

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 11, జూన్ 2026 16 పేజీలు



ఖరారైన పంటల సాగు ప్రణాళిక



2లో

పలకరించిన తొలకరి

పంటల సాగుకు సిద్ధమవుతున్న అన్నదాత

అందుబాటులో విత్తనాలు, ఎరువులు

నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని

అధికారుల సూచనలు పెరగనున్న పెట్టుబడి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : అనుకున్న సమయానికి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. సోమవారం వేకువజామున తొలకరి పలకరించింది. మృగశిర కార్తె ప్రవేశం రోజున భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న జనానికి వర్షం రాక ఉపశమనాన్ని కలిగించింది. తీవ్ర ఎండలను చూసి బెంబేలెత్తిన జనానికి చల్లబడ్డ వాతావరణం సంతోషాన్ని నింపింది. ఇక అన్నదాత వానాకాలం వ్యవసాయ పనులకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు వానాకాలం పంటల సాగు ప్రణాళికలను ఖరారు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లో ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు సాగు చేయాలో అందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచారు. విడతల వారీగా వీటిని రైతులకు ఇబ్బందులు కలగకుండా అందజేయనున్నారు.



2లో

అధికారులు సమన్వయంతో పని చేయాలి

వివరాలతో నివేదికలు సమర్పించాలి కలెక్టర్ చిత్రా మిశ్రా

ధాన్యం సేకరణలో రాష్ట్రంలోనే ముందంజ

ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలతో రైతులను తప్పుదోవ పట్టించొద్దు
మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



16లో

సంక్షేమ శాఖలోనూ అవినీతి కాంట్రాక్టర్ల బిల్లుల కోసం చేతివాటం

అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు



2లో



ఖరారైన పంటల సాగు ప్రణాళిక

పలకరించిన తొలకరి

పంటల సాగుకు సిద్ధమవుతున్న అన్నదాత

అందుబాటులో విత్తనాలు, ఎరువులు

నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని

అధికారుల సూచనలు పెరగనున్న పెట్టుబడి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : అనుకున్న సమయానికి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. సోమవారం వేకువజామున తొలకరి పలకరించింది. మృగశిర కార్తె ప్రవేశం రోజున భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న జనానికి వర్షం రాక ఉపశమనాన్ని కలిగించింది. తీవ్ర ఎండలను చూసి బెంబేలెత్తిన జనానికి చల్లబడ్డ వాతావరణం సంతోషాన్ని నింపింది. ఇక అన్నదాత వానాకాలం వ్యవసాయ పనులకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు వానాకాలం పంటల సాగు ప్రణాళికలను ఖరారు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లో ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు సాగు చేయాలో అందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచారు. విడతల వారీగా వీటిని రైతులకు ఇబ్బందులు కలగకుండా అందజేయనున్నారు. వరి, పత్తి, మొక్కజొన్న, కంది, పెసర, వేరుశనగ, మిరప, ఆయిల్ పామ్ ఇతర పంటలను ఈ వానాకాలం రైతులు సాగు చేయనున్నారు. ఎక్కువగా వరి, పత్తి పంటలు సాగు చేస్తారు. ఈ రెండు పంటల సాగుకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారు. అంతేకాకుండా నకిలీ విత్తనాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. విత్తనాల కొనుగోలులో మోసపోవద్దని నకిలీ విత్తనాల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి సూచిస్తున్నారు. గుర్తింపు పొందిన డీలర్ల వద్దే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ఇప్పటికే జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. విత్తనాలను కొనుగోలు చేసిన అనంతరం బిల్లులు తీసుకోవాలి. సదరు బిల్లులపై విక్రయదారుడు పేరు, అమ్మకపు పన్ను నెంబర్, రైతు, గ్రామం, విక్రయ దారుడు సంతకం, ప్యాకెట్ పై ప్యాకింగ్, ఎక్స్పైరీ తేదీలు, లాట్, బ్యాచ్ నెంబర్లను చూసుకోవాలి. కంపెనీ పేరు, ధర కూడా చూసుకోవాలి. పగిలిన ప్యాకెట్లు, గడువు దాటిన విత్తనాలను కొనుగోలు చేయవద్దని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. విత్తనాల ప్యాకెట్, డబ్బాలు, సంచులకు సీల్ ఉందా లేదా చూసుకోవాలి. తూకంలో అనుమానాలు ఉంటే కొనుగోలు చేసిన డీలర్ వద్దే తూకం వేయించుకోవాలి. డీలర్ల నుండి తీసుకున్న రసీదులు పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలి. విత్తనాలు మొలకెత్తే సమయంలో, పూత, ఖాతా దశలో పంటలో లోపం కనిపిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచిస్తున్నారు. పురుగుల మందుల డబ్బాలు కొనుగోలు చేసుకునేటప్పుడు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులను చైతన్య పరుస్తున్నారు. దీంతో అన్నదాత అప్రమత్తమవుతున్నారు. తొలకరి పలకరించడంతో దుక్కులు దున్నడం ప్రారంభించారు. జీలుగ విత్తనాలను చల్లుతున్నారు. ఈలోపు మరిన్ని వర్షాలు కురవగానే జీలుగ భూముల్లో కలియ దున్ని నాట్లు వేయనున్నారు. వారం రోజుల్లో వరి నారుమళ్లు పోసేందుకు అన్నదాత సిద్ధమవుతున్నారు. కాగా మృగశిర కార్తె ప్రవేశంతో ఆకాశం మేఘాలతో నిండిపోతుంది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించి తొలకరి చినుకులు కురుస్తాయి. అనంతరం భారీ వర్షాలు వస్తాయి. సూర్యుడు రోహిణి నక్షత్రం నుంచి మృగశిర నక్షత్రం లోకి ప్రవేశించడంతో మృగశిర కార్తె ప్రారంభమవుతుంది. అందుకే మృగశిర కార్తె అంటారు. రైతులు వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు. పరాభవ నామ సంవత్సరం ప్రకారం సూర్యుడు జూన్ 8న మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించి జూన్ 22 వరకు అక్కడే



ఉంటాడు. జూన్ 23న సూర్యుడు ఆరుద్ర నక్షత్రం లోకి ప్రవేశించటంతో ఆరుద్ర కార్తె ప్రారంభమవుతుంది. ఆరుద్ర కార్తిలో కూడా వర్షాలు పడతాయి. ఇది ఇలా ఉండగా ఇంధన ధరలు పెరగడంతో రైతులపై భారం పడుతుంది. ఈ వానాకాలం పెట్టుబడి పెరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి మూడు నుంచి నాలుగు వేలు పెట్టుబడి పెరిగే అవకాశం లేకపోలేదు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడమే ఇందుకు కారణం. పంటల సాగులో రైతులు ఎక్కువ శాతం యంత్రాలను వినియోగిస్తున్న సంగతి తెలిసిందే. దుక్కులు దున్నాలంటే ట్రాక్టర్లను వినియోగించాలి. వరి కోతలు కోసి ధాన్యం మార్కెట్కు చేరేంతవరకు యంత్రాలను వినియోగించక తప్పదు. వివిధ రకాల మందులను పిచికారి చేయాలి. ఇందుకు డ్రోన్ ఉపయోగిస్తారు. హార్వెస్టర్లు కూడా వాడుతారు. వీటన్నిటిని పరిగణలోకి తీసుకుంటే ఇంతకుముందు ఎకరానికి 10 వేల రూపాయలు పెట్టుబడి కాగా ప్రస్తుతం 13 నుంచి 15 వేల రూపాయల వరకు పెట్టుబడి అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. మధ్యలో వరి పైర్లకు తెగుళ్లు సోకితే వివిధ రకాల మందులను పిచికారి చేయాలి. దీంతో మరింత పెట్టుబడి పెరుగుతుంది. ఈ వానాకాలం రాష్ట్రంలో సాగు విస్తీర్ణం 1.32 కోట్ల ఎకరాలుగా నిర్ణయించారు. ఇందులో వరి 67.30 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యంగా నిర్ణయించారు. మొక్కజొన్న 6.44 లక్షల ఎకరాలు, పత్తి 45.94 లక్షల ఎకరాల్లో సాగు చేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇంధన ధరలు పెరగడంతో రైతులపై భారం పడడంతో పాటు పెట్టుబడి కూడా పెద్ద మొత్తంలో పెరుగుతుంది. వ్యవసాయ పనులకు ఉపయోగించే యంత్రాలు పెట్రోల్, డీజిల్ తో నడుస్తాయి. దీంతో యంత్రాల యజమానులు కిరాయి ధరలను పెంచారు. అద్దె డబల్ చేయడంతో అన్నదాత ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. ఒక మే నెలలో పది రూపాయల వరకు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో వ్యవసాయానికి ఉపయోగించే యంత్రాల కిరాయి పెరిగి రైతులపై భారం పడి పెట్టుబడి పెరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ మృగశిర కార్తె ప్రవేశంతో, తొలకరి పలకరించడంతో అన్నదాత వ్యవసాయ పనులపై దృష్టి సారించారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా గ్రామాల్లో రైతులకు సూచనలు సలహాలు అందజేస్తున్నారు. విత్తనాలు, ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తూ నకిలీ విత్తనాలను అరికట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఇక రైతన్న వ్యవసాయ పనులతో బిజీ కానున్నారు.

-రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు

వడ్డేపల్లి భాస్కర్

వ్యవసాయ అధికారి జగిత్యాల జిల్లా



రైతులకు అందుబాటులో ఎరువులు విత్తనాలు ఉన్నాయని యూరియా 2లక్షల 70 వేల బస్తాలు ఉన్నాయని, అలాగే కాంప్లెక్స్ ఎరువులు, డి ఎ పి, ఎరువులు అందుబాటులో ఉన్నాయని వీటితోపాటు జనుము, జిలుగు 11,500 క్వింటాళ్లు ఉండగా ఇప్పటికీ 6000 క్వింటాళ్లు రైతులకు విక్రయించామని పేర్కొన్నారు అలాగే అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే ఇంకా 68,000 మంది రైతులు ఫార్మర్ హిస్టరీ ఎంట్రీ చేసుకోలేదని తప్పనిసరిగా ఎంట్రీ చేసుకోవాలని ఏఈఓ ల వద్ద గాని సి ఎస్ ఇ సెంటర్లో గానీ మీసేవ సెంటర్లో గానీ రైతులు ఎన్రోల్ చేసుకోవాలని ఫార్మర్ హిస్టరీ ఎన్రోల్ చేసుకున్న వారికే ప్రభుత్వ పరంగా అందే సబ్సిడీలు గాని ఇతర ఏదైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందించే పథకాలలో వీరికి అవకాశాలు ఉంటాయని లేనిచో అవకాశాలు కోల్పోతారని పేర్కొన్నారు. అలాగే రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని వరి దొడ్డు వార్డులు వేయరాదని వేసే అధికారులు చెప్పిన సన్న వడ్లు మాత్రమే సాగు చేయాలని ఆయిల్ ఎక్కువగా సాగు చేస్తే మంచి లాభాలు ఉంటాయని రైతులు ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు

సంక్షేమ శాఖలోనూ అవినీతి

కాంట్రాక్టర్ల బిల్లుల కోసం చేతివాటం

అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: పేదలకు పసిపిల్లలకు మహిళలకు అందాల్సిన పౌష్టికాహారం కు అవినీతి చీడ వదలలేదు. పౌష్టికాహారం సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు సంక్షేమ శాఖ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్న తీరుపై అవినీతి నిరోధక శాఖ దృష్టి సారించి ఆధారాలతో సహా నిరూపించడమే కాక అవినీతికి పాల్పడిన మహిళా ఉద్యోగినేని అరెస్టు చేసి కటకటాల వెనక్కి నెట్టింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. అంగన్వాడీలకు సంక్షేమ హాస్టల్ లకు పౌష్టికాహార పంపిణీలో భాగంగా పప్పు దినుసులు గుడ్లు ఐసిడిఎస్ పథకం కింద సరఫరా చేస్తుంటారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు నిర్ణీత కాలవ్యవధికి గాను సరఫరా చేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్లకు జిల్లా సంక్షేమ కార్యాలయం నుండి బిల్లులు చెల్లింపులు జరుగుతాయి. అయితే 2022 2024 మధ్య కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకుగాను సంక్షేమ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న గనుక రాధిక తన చేతివాటం ప్రదర్శించినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించేందుకు అవినీతికి పాల్పడినట్లు గుర్తించారు. కాంట్రాక్టర్ల వద్ద నుండి లంచం నేరుగా తీసుకోకుండా కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలు



ఔట్సోర్సింగ్ సిబ్బంది ద్వారా ఆన్లైన్ పేమెంట్ ల ద్వారా రెండేళ్ల కాలంలో సుమారు 2,37,500 వసూలు చేసినట్లు ఏసీ వ్యాధికారులు గుర్తించారు. నిందితురాలు తన అధికార పరిధిని మించి కాంట్రాక్టర్ల బిల్లులు క్లియర్ చేసేందుకు సిబ్బందిపై ఒత్తిడి తీసుకు వచ్చినట్లు విచారణలో గుర్తించారు. పూర్తి ఆధారాలు సేకరించిన ఏసీబీ అధికారులు రికార్డులు స్వాధీనం చేసుకోవడమే కాక నిందితురాలు రాధికను అదుపులోకి తీసుకొని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరపరిచారు. కేసు విచారణ ఇంకా కొనసాగుతుందని ఏసీబీ డి.ఎస్.పి విజయ్ కుమార్ తెలిపారు



అధికారులు సమన్వయంతో పని చేయాలి

క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తించి పరిష్కరించాలి

వివరాలతో నివేదికలు సమర్పించాలి కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టు పరిశ్రమ, ఉద్యానవన, మత్స్య, పశుసంవర్ధక, వ్యవసాయ శాఖల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, రైతులకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలు, వాటి ప్రగతి వివరాలను కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రైతుల సమస్యలను తెలుసుకోవడానికి అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండలాల వారీగా సాగు భూముల విస్తీర్ణం, సాగవుతున్న పంటలు, ఆయిల్ పామ్, వరి, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు, పూలు, పండ్ల తోటల వివరాలు, భూముల స్వరూపం, వర్షపాతం పరిస్థితులు, రైతు వేదికల ద్వారా అందుతున్న సేవలు, రైతులకు అనుకూల, ప్రతికూల అంశాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో మండల వ్యవసాయ అధికారులను నోడల్ అధికారులుగా నియమిస్తూ సమన్వయ బాధ్యతలు అప్పగించారు.జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి సంబంధించి ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు విధానాలపై అవగాహన పెంపొందించేందుకు త్వరలో వ్యవసాయ విస్తరణ అధికారులకు (ఏఈఓలు) ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మిని ఆదేశించారు.జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు పంటల మార్పిడి విధానం, ప్రత్యామ్నాయ సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చందుర్తిలో బిజెపి పార్టీ విజయోత్సవాలు

చందుర్తి/ ప్రభాతవార్త



దేశ ప్రధానిగా నరేంద్రమోదీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చందుర్తి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరిపారు, శ్రీ మహాలక్ష్మీ ఆలయంలో బిజెపి నాయకులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా,విజేందర్ మాట్లాడుతూ,12 సంవత్సరాలుగా దేశ ప్రజలను ఒక సైనికుడిగా కంటికి రెప్పలా కాపాడుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అభినందనలు తెలిపారు.నిరంతరం దేశ అభివృద్ధి గురించి ప్రజల గురించి ఆలోచిస్తూ దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దుతున్న ప్రధాని మోడీ కి దేశ ప్రజల ఆశీస్సులతో పాటు ముక్కోటి దేవుళ్ళ ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.12 ఏళ్ల మోదీపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అన్నారు.పొరుగు దేశాలలో యుద్ధాలు జరుగుతున్న భారతీయులు ధైర్యంగా ఉన్నారంటే దానికి కారణం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని గర్వంగా చెప్పుకుంటున్నామని అన్నారు.మోడీ అంటే 12 ఏళ్ల విశ్వాసం,వికాసం,ప్రజా సంక్షేమం, అని అన్నారు.బిజెపి కార్యకర్తగా ప్రధానమంత్రి నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు హనుమయ్య చారి,పోశెట్టి రాకేష్, మర్రి మల్లేశం , పెరుక గంగరాజు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం

పెద్దపల్లి అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, బుధవారం పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత సమాజంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అటవీ అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి మండలం, సబితం గ్రామంలోని పర్యాటక ప్రాంతం (సబితం జలపాతం) వద్ద స్థానిక గ్రామస్తులకు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన, వాటిని రీసైక్లింగ్ చేయడం వల్ల కలిగే ఉపయోగాలు, అటవీ సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పర్యావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది 32 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబితం గ్రామ సర్పంచ్ ఎస్.ఎన్. సరోజన, కానుపురం ఎస్.ఐ. శ్రీ ప్రసాద్, పెద్దపల్లి రూరల్ ఎస్.ఐ. స్వప్న హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో రేంజ్ అధికారి టి సతీష్



కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, అటవీ సంపదను కాపాడుకోవాలని ప్రజలను కోరారు. పర్యావరణ హితమైన అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా భావి తరాలకు మంచి భవిష్యత్తును అందించవచ్చని వారు పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. వినయ్ నాయక్ అటవీశాఖ అధికారులు రమేష్ ,దేవదాస్, కొమురయ్య,నర్సయ్య,రహమతుల్లా ,అమీరుద్దీన్ ప్రదీప్, పవన్ కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

అక్రమ కేసులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న మంత్రి దుద్ది దుద్దిళ్ల

కుటుంబ పాలనకు ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదు

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్

రామగిరి ప్రభాతవార్త

అక్రమ కేసులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ మంత్రి దుద్దిల్ల పైశాచిక ఆనందం పొందుతున్నాడని రాబోయే రోజుల్లో దుద్దిల్ల కుటుంబ పాలనకు ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్ అన్నారు. బుధవారం రామగిరి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకుడు మేదర బోయిన కుమార్ యాదవ్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య తో కలిసి ఆయన మాట్లాడుతూ, అధికార దుర్వినియోగం చేసి ప్రజల హక్కులను కాలరాస్తున్న దుద్దిళ్ల కుటుంబ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. అక్రమ కేసులు బనాయించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ పాలన సాగించాలనే ప్రయత్నాలను ఎవరూ సహించరని, ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు.అడవి శ్రీరాంపూర్‌లో జరిగిన ఘటనలో అసలు నిందితుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ, అతడిని కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పూదరి సత్యనారాయణ గౌడ్ పై అక్రమ కేసులు నమోదు చేసి అసలు అంశాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. నిందితులపై చర్యలు తీసుకోకుండా



నిజం మాట్లాడుతున్న పూదరి సత్యనారాయణ గౌడ్ పై చర్యలకు దిగడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని విమర్శించారు. పోలీస్ వ్యవస్థ ప్రజల భద్రత కోసం పనిచేయాల్సి ఉందని, ఏ రాజకీయ పార్టీకి లేదా నాయకులకు అనుకూలంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. విధి నిర్వహణలో పక్షపాతం ప్రదర్శించే అధికారులపై భవిష్యత్తులో చట్టబద్ధమైన చర్యలు తీసుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. మంథని నియోజకవర్గంలో 2014కు ముందు జరిగిన కక్షపూరిత రాజకీయాలను ప్రజలు ఇంకా మరచిపోలేదని అన్నారు. అధికార బలంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన రాజకీయాలకు ప్రజలు ఇప్పటికే తగిన తీర్పు ఇచ్చారని, మళ్లీ అలాంటి రాజకీయాలను పునరావృతం చేయాలనే ప్రయత్నాలను ప్రజలు సహించరని పేర్కొన్నారు.ఈ సమావేశం లో గాజుల ప్రసాద్, పుల్లెల కిరణ్, ఆసం తిరుపతి, దామర శ్రీనివాస్, సైండ్ల సత్యనారాయణ, జాపతి శేఖర్, ధర్మల సంపత్, రొడ్డ శ్రీనివాస్, ఇజ్జగిరి సాకేత్, జాపతి శేఖర్, బొంకూరి పోషం, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

మంథని మున్సిపాలిటీలో వార్డు సభ నిర్వహణ

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపాలిటీ పరిధిలోని 4, 5 వార్డుల వార్డు సభను బుధవారం కూచురాజుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త ప్రత్యేక జాగ్రత్త చెత్తలను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందజేయాలని అవగాహన కల్పించారు.అలాగే ఇంకుడు గుంతల నిర్మాణం, భవిష్యత్తు తరాలకు సురక్షితమైన పర్యావరణం కోసం మొక్కల పెంపకం, త్రాగునీటి సంరక్షణ, రోడ్లు మరియు వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై వివరించారు.అనంతరం వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని, వారి నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహెందర్ రెడ్డి రెడ్డి ,స్థానిక కౌన్సిలర్లు మద్దికట్ల ప్రవంతి రమేష్ , కుర్ర లింగయ్య , నూకల కమల్ , తహసీల్దార్ శ్రీ అరిఫోద్దిన్,, ఎంఎల్‌హెచ్‌పి నీలిమ గారు, మెప్మా సి ఓ లావణ్య,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

31 డిమాండ్లపై సమ్మె నోటీసు

-సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్

(ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్

గోదావరిఖని,ప్రభాతవార్త:సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే జూన్ 22 తర్వాత సమ్మెకు దిగేందుకు సిద్ధంగా ఉన్నామని గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ప్రకటించారు. సమ్మె అంశంపై ఇతర కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరిపి ఉమ్మడి పోరాటానికి రూపకల్పన చేస్తామని తెలిపారు.బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గుర్తింపు సంఘం ఎన్నికల అనంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యంతో పలుమార్లు చర్చలు జరిపినా ఆశించిన ఫలితాలు రాలేదన్నారు. డైరెక్టర్ (పీఏ), సీఎండీ స్థాయిలో జరిగిన సమావేశాల్లోనూ సమస్యల పరిష్కారంపై స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు.కార్మికుల్లో పెరుగుతున్న అసంతృప్తి నేపథ్యంలో ఇటీవల కొత్తగూడెంలో జరిగిన ఏఐటీయూసీ కేంద్ర కమిటీ సమావేశంలో సమ్మెకు సిద్ధం కావాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆ నిర్ణయానికి అనుగుణంగా పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం జూన్ 8న యాజమాన్యానికి 31 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసు అందజేశామని చెప్పారు.సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయడం, మెడికల్ బోర్డు సమావేశాలను పునరుద్ధరించడం, డిపెండెంట్ల ఉద్యోగాల సమస్య పరిష్కారం, సొంతింటి పథకం అమలు, కొత్త గనుల ప్రారంభం, గనుల్లో ఆధునిక యంత్రాల ఏర్పాటు, కార్మికులకు లాభాల్లో వాటా చెల్లింపు, పలు క్యాడర్ల సమస్యల పరిష్కారం వంటి ప్రధాన డిమాండ్లను నోటీసులో పొందుపరిచినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు, వివిధ శాఖల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

అప్పుల భారంతో యువ రైతు ఆత్మహత్య

- గూడూరులో విషాదం

కమలాపూర్: ప్రభాతవార్త:



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో అప్పుల భారం తట్టుకోలేక ఓ యువ రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన తెప్ప రాంబాబు, తండ్రి స్వామి, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉరి వేసుకుని ప్రాణాలు కోల్పోయాడు.వివరాల ప్రకారం, రాంబాబు మామిడి తోటలను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. పెట్టుబడులు, ఇతర ఖర్చుల నిమిత్తం దాదాపు పది లక్షల రూపాయల వరకు అప్పులు చేయాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఆశించిన దిగుబడి, ఆదాయం రాకపోవడంతో అప్పుల ఒత్తిడి తీవ్రమైంది. ఈ మానసిక వేదనను భరించలేక రాంబాబు తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు భార్య స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కమలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ నవీన్ తెలిపారు.రాంబాబుకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తి ఆకస్మికంగా నిండు జీవితాన్ని చాలించడంతో గూడూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. భార్య, పిల్లల రోదనలు అందరినీ కలిచివేస్తున్నాయి. రైతు కుటుంబానికి ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు. కౌలు వ్యవసాయంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సి న అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

యువకుడి ఆత్మహత్య

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము మామిడాల పల్లి గ్రామానికి చెందిన సింగరేణి సుధాకర్ (23) అనే యువకుడు మంగళవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై ఆవులతిరుపతి బుధవారం తెలిపాడు. కుటుంబ సభ్యులు,పోలీసుల కథనం మృతుడు కరీంనగర్ జిల్లా కేంద్రం లో జిప్టో సంస్థలో బాయ్ గా పనిచేస్తుండేవాడని,గత కొద్ది రోజులుగా ఆన్లైన్ ఆటలకు అలవాటు పడి అప్పులపాలై మనస్థాపానికి గురై గ్రామశివారులో ఉరేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడని ,ఇతని మరణానికి ఎవ్వరు బాధ్యులు కాదని ,తల్లి సారమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యపానానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.కల్లు తాగే అలవాటుకు బానిసై,ఆ వ్యసనం నుండి బయటపడలేక తీవ్ర మనస్తాపానికి గురైన ఆగంతపు అశోక్ 38 అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.వివరాలు ఇలా ఉన్నాయి వృత్తిరీత్యా బార్బర్‌గా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్న అశోక్‌కు భార్య సుజాత,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.గత కొంతకాలంగా అశోక్ కల్లుకు బానిసయ్యాడు.తాను ఈ అలవాటును మానలేకపోతున్నానని గత కొంతకాలంగా ఆవేదన చెందుతున్నాడు.ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి సమయంలో గ్రామ శివార్లలోని నల్ల పోచమ్మ గుడి వద్ద అశోక్ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుని భార్య అగంతపు సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని,దర్యాప్తు చేస్తున్నారు.కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి.

అదృశ్యం పై కేసు నమోదు

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన దురిశెట్టి అనిల్ ఇద్దరు పిల్లలు మహేశ్వరి,మనస్వి ల అదృశ్యంపై బుధవారం కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ తెలిపారు.ఎస్సై కథనం ప్రకారం అనిల్ పిల్లలతో కలిసి కారులో కరీంనగర్ లోని పార్కు తీసుకెళ్తానని ఇంట్లో వాళ్లకి చెప్పి సాయంత్రమైనా తిరిగి రాకపోగా,కుటుంబ సభ్యులు అనిల్ కి ఫోన్ చేశారు.అనిల్ సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అవ్వడంతో ఆచూకీ కోసం స్నేహితులు,బంధువులను సంప్రదించారు,ఎలాంటి సమాచారం లభించకపోవడంతో సోదరుడు అనుదీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. కాగా గత కొంతకాలంగా అనిల్ భార్యతో మనస్పర్థాల నేపథ్యంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

కోరుట్ల వార్త

దేశానికి ప్రధాని మోడీ సేవలందిస్తున్నందుకు గాను ప్రత్యేక పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త :



భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి పరిపాలన 4399 రోజులు నిర్విరామంగా భారత ప్రధానిగా సేవలందిస్తున్నందుకు గాను భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని వేములవాడ రోడ్డు లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు, ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని ముందుకు సాగుతున్న ప్రధాని మోడీ ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు భారతదేశానికి సేవలు అందించాలని ప్రపంచంలోనే భారతదేశన్నీ ముందంజలో నడిపిస్తూ ఉండాలని ఆకాంక్షి స్తున్నామన్నారు. అనంతరం రిటైర్డ్ టీచర్ తెలంగాణ ఉద్యమంలో జేఏసీ కన్వీనర్ గా ఉద్యమాన్ని ముందుకు నడిపించిన తునికి రాఘవులు, రక్తదానం చేయడం ఒక గొప్ప దానంగా వివరిస్తూ ఎంతోమందికి రక్తదాతగా ఎవరికి రక్తమవసరం ఉన్న ముందుగా గుర్తుకు వచ్చే పేరు కటుకం గణేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, సీనియర్ నాయకులు రుద్ర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సుధవేణి మహేష్, డివ్యూటీ ఫ్లోర్ లీడర్ తిరుమల వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్ కౌన్సిలర్ గుగ్లావత్ శ్రీకాంత్, సీనియర్ నాయకులు మాసం ప్రసాద్, మాడవేణి నరేష్, సోరుపాక రమేష్, కలాల సాయిచంద్, మైదం సత్యనారాయణ, బెక్కం ఆశోక్, గోనెల రాజశేఖర్, గుండేటి సంజీవ్, గుద్దేటి రాజేందర్, రాధారపు సత్యనారాయణ, ఉప్పులూటి రాఘవులు, ఎల్లాల నారాయణరెడ్డి, మామిడి మల్లేష్, మామిడి మల్లేష్ రెడ్డి, గడ్డం రాజశేఖర్, నారవేని విజయ్, బీజేపీఎం నాయకులు దమ్మ సంతోష్, తైదేల ప్రశాంత్, వాసాల సంతోష్, బాల్క ప్రేమ్ సాగర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ కై ప్రత్యేక పూజలు

కథలాపూర్ ప్రభాతవార్త,



భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అత్యధిక కాలం ప్రధానమంత్రిగా సేవలందించిన సందర్భంగా,భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక అర్చన కార్యక్రమం నిర్వహించారు. నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో ఉండి భారత దేశాన్ని శక్తివంతంగా నిలపాలని ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు, ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, సీనియర్ నాయకులు బద్రి సత్యం,గాందరి శ్రీనివాస్,బండ అంజయ్య,కాసోజీ ప్రతాప్,గుండేటి రాజేష్,వీరమళ్ళ శ్రీనివాస్,ముంజ వెంకటేష్,చందనగిరి రాజేష్,కంటే రాజం,సాయిరెడ్డి,నరేష్ పాల్గొన్నారు.

భారత ప్రభుత్వ ఆమోదిత కంప్యూటర్ సర్టిఫికెట్లు పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మాస్టర్‌మైండ్ కంప్యూటర్ ఎడ్యుకేషనల్ అకాడమీలో కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు భారత ప్రభుత్వ ఆమోదిత సర్టిఫికెట్స్ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ మైండ్ అధినేత, సీ.ఈ.ఓ శివరాత్రి శివప్రసాద్ ను మనస్ఫూర్తిగా అభినందించి, కోరుట్ల నియోజకవర్గ, పరిసర గ్రామ ప్రజలకు కంప్యూటర్ బేసిక్స్ నుంచి ప్రస్తుత ఏఐ కంప్యూటర్ కోర్సుల లో నిరంతరం అత్యద్భుతమైన శిక్షణ ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, సాఫ్ట్వేర్ జాబ్స్ వరకు ప్రోత్సహిస్తున్నందుకు, యువత తప్పనిసరిగా భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన మాస్టర్ మైండ్ కంప్యూటర్ ఎడ్యుకేషనల్ అకాడమీ లో ట్రైనింగ్ పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. కోరుట్ల నియోజకవర్గంలో ఇలాంటి కంప్యూటర్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సెంటర్ రావడం అందరికి అదృష్టంగా పేర్కొన్నారు. యువత మొబైల్లో ఉన్న సాఫ్ట్వేర్ వాడడం కాదు అలాంటి సాఫ్ట్వేర్ మీరే తయారు చేసే స్కిల్ మాస్టర్ మైండ్ లో నేర్చుకోండి, తెలంగాణ రాష్ట్రాన్ని సాంకేతికంగా అభివృద్ధి చేయండని విద్యార్థులకు సూచించారు. అనంతరం మాస్టర్‌మైండ్ సీ.ఈ.ఓ శివరాత్రి శివప్రసాద్ మాట్లాడుతూ యువత ఈరోజు ఎన్ని చదువులు చదివినా, ఎన్ని డిగ్రీలు చేసినా అవి కేవలం ఎంట్రీ క్వాలిఫికేషన్స్ కి మాత్రమే పనిచేస్తున్నాయని, ఈరోజుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం లేనిదే ఏ ఉద్యోగమూ పొందలేమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రక్షి త, ప్రజా ప్రతినిధులు, బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత విద్యార్థి కుటుంబానికి డా.రఘు రూ.10 వేల ఆర్థిక సాయం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి రాహుల్ మరణం బాధాకరమని డాక్టర్ రఘు అన్నారు. బాధిత కుటుంబానికి సానుభూతి తెలుపుతూ రాహుల్ మరణంతో దుఖంలో మునిగిపోయిన కుటుంబానికి అండగా నిలిచారు.రాహుల్ తల్లిదండ్రులను పరామర్శించి,బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే రాహుల్ సోదరి చదువుకోసం అన్ని విధాలా అండగా ఉంటానని కూడా భరోసా ఇచ్చారు..

చిన్నారుల సమగ్ర వికాసమే లక్ష్యం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఏర్పాటు చేసిన హ్యాపీ స్కూల్ ను మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర వికాసానికి ఇలాంటి వినూత్న విద్యాసంస్థలు ఎంతో అవసరమని, పిల్లలలో సృజనాత్మకత, ఆలోచనా శక్తి, భాషా నైపుణ్యాలు, సామాజిక విలువలు, శారీరక వికాసం వంటి అంశాల అభివృద్ధికి హ్యాపీ స్కూల్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తెలిపారు. హ్యాపీ స్కూల్‌లో సంప్రదాయ బోధనకు భిన్నంగా ప్రాక్టికల్ టీచింగ్, యాక్టివిటీ ఆధారిత అభ్యాసం, హోలిస్టిక్ డెవలప్‌మెంట్, ఎన్‌రిచ్డ్ ల్యాబ్, ఆధునిక ప్లే ఏరియా, జాలీ ఫోనిక్స్, సీపీఏ మ్యాథ్స్ విధానం వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా పిల్లలకు అనుభవాత్మక విద్య అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సిలర్లు తోట గంగాధర్, గుగులోత్ శ్రీకాంత్, పొట్ట సురేందర్, చిట్యాల లక్ష్మణ్, ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఉప్పులూటి రాఘవులు, బురుగు రామస్వామి, రిటైర్డ్ టీచర్ రాజోజి భూమయ్య, పలువురు తల్లిదండ్రులు, విద్యాభిమానులు పాల్గొన్నారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, అతిథులకు కరస్పాండెంట్ జక్కం తాజ్, ప్రిన్సిపాల్ రాచబత్తుల సంతోష్ మరియు ఉపాధ్యాయ బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :



ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలని కోరుట్ల కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఆదేశించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న బోర్‌వెల్‌కు మోటార్ ఫిట్టింగ్ చేయడంతో పాటు, అదనంగా కొత్త బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కొత్త బోర్‌వెల్ ద్వారా రోజుకు సుమారు 40 నుండి 50 వేల లీటర్ల నీటి సదుపాయం పెరిగే అవకాశం ఉందని, ఆసుపత్రిలో నీటి కొరత లేకుండా నిరంతర సరఫరా జరిగేలా చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.రోగులకు పరిశుభ్రమైన తాగునీరు, మెరుగైన పారిశుద్ధ్య వసతులు, అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించడంలో ఎలాంటి నిరక్ష ్యం ఉండవద్దని తెలిపారు.ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంతగంగాధర్, వైద్య అధికారులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

25వ వార్డులో వార్డు సభ, ఇందిరమ్మ చీరల పంపిణీ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని 25వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కలాల రాధ సాయిచంద్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక వార్డు సభ మార్కండేయ టెంపుల్ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాధ సాయిచంద్ మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యలను ఆడిగి తెలుసుకున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ అధికారులతో కలిసి కౌన్సిలర్ రాధ సాయిచంద్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మునిసిపల్ స్నిబ్బది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణ శివారులోని పెద్ద గుండు ప్రాంతంలో కారు ద్విచక్ర వాహనం ఢీకొనగా ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మెట్పల్లి నుంచి కోరుట్ల వైపు కోరుట్ల మండలంలోని సంగెం గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ (47)అనే వ్యక్తి వస్తుండగా కోరుట్ల నుంచి మెట్పల్లి వైపు వెళ్తున్న కారు ఎదురుగా ఢీకొనగా ఈ ప్రమాదంలో శ్రీనివాస్ గౌడ్ కు త్రీవ గాయాలు కాగా ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

వర్షాకాలం వరద ముప్పు నివారణకు పకడ్బందీ చర్యలు

-కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 10, ప్రభాతవార్త:

గత వర్షాకాలం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి నిర్మల్ పట్టణంలో వరద నీరు రోడ్లపై నిలిచే పరిస్థితి రాకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ పట్టణంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గతేడాది భారీ వర్షాలకు నీటమునిగిన శివాజీ చౌక్, మంచిర్యాల చౌరస్తా, విశ్వనాథ్ పేట్, సిద్దాపూర్ వాగు పరివాహక ప్రాంతాల్లో కాలినడకన తిరిగి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. మురుగు నాళాల్లో పూడిక, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం వల్లే నీటి ప్రవాహానికి అంతరాయం కలుగుతోందని గుర్తించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "వర్షాకాలంలో ఒక్క చుక్క నీరు కూడా రోడ్డుపై నిల్వ ఉండకూడదు. ప్రజలకు, వాహనదారులకు, వ్యాపారులకు ఇబ్బంది కలగకూడదు. ఇది మనందరి సమష్టి బాధ్యత" అని స్పష్టం చేశారు. "అధికారుల నిరక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బంది పడితే సహించేది లేదు" అని కలెక్టర్ హెచ్చరించారు.పట్టణంలోని అన్ని ప్రధాన నాళాలు, అంతర్గత డ్రైనేజీల్లో వారంలోగా పూడిక తొలగించాలి. సిద్దాపూర్ వాగులో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలను గుర్తించి నోటీసులు ఇవ్వాలి.మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక వరద నియంత్రణ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి. వర్షం పడిన ప్రతిసారీ ఫీల్డ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో



ఉండి పరిస్థితిని పర్యవేక్షించాలి.మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలు సమన్వయ కమిటీగా ఏర్పడి పనిచేయాలి. అత్యవసర వాహనాలు, మోటార్లు, జేసీబీలను సిద్ధంగా ఉంచుకోవాలి.చెత్తను నాళాల్లో వేయవద్దని ప్రజలకు అవగాహన కల్పించాలి. వరద సమస్య ఉన్న చోట ప్రజలు టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.సిద్దాపూర్ వాగు వద్ద నీటి ప్రవాహ తీవ్రతను పరిశీలించిన కలెక్టర్, వాగుకు ఇరువైపులా పటిష్టమైన రక్షణ గోడలు నిర్మించే ప్రతిపాదనలపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసేందుకు ముందస్తు హెచ్చరిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, తహసిల్దార్ రాజు, మున్సిపల్ డీఈ సుధాకర్, ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

చట్టబద్ధంగా మాత్రమే దత్తత తీసుకోవాలి

-కలెక్టర్ కె. హరిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 10, ప్రభాతవార్త :



పిల్లలు లేని దంపతులు ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే తప్పనిసరిగా కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ మార్గదర్శకాల ప్రకారం దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన దుర్గం లింగయ్య,రేణుక దంపతులకు చట్టబద్ధమైన రెలెటివ్ అడాప్షన్ ఆర్డర్ ప్రతిని జిల్లా కలెక్టర్ అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చట్టబద్ధ ప్రక్రియలను పాటించకుండా మధ్యవర్తుల ద్వారా, అనధికారికంగా దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యల వల్ల భవిష్యత్తులో పిల్లలు, కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి చిన్నారికి సురకితమైన కుటుంబ వాతావరణంలో పెరిగే హక్కు ఉందని పేర్కొన్నారు. దత్తత ప్రక్రియ ద్వారా పిల్లలకు ప్రేమ, భద్రత, విద్య, మంచి భవిష్యత్తు కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. దత్తత ప్రక్రియలో పారదర్శకత, చట్టబద్ధత, పిల్లల సంక్షేమం ప్రధాన లక్ష్యాలని, అందువల్ల ప్రభుత్వం నిర్దేశించిన విధానాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. చట్టబద్ధమైన దత్తత ద్వారా పిల్లల హక్కులు పూర్తిస్థాయిలో పరిరక్షించబడతాయని, వారసత్వ హక్కులు, గుర్తింపు, విద్య, ఇతర సంక్షేమ ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనధికారికంగా మధ్యవర్తుల ద్వారా జరిగే దత్తతలు పిల్లల అక్రమ రవాణా, దుర్వినియోగం వంటి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దత్తత తీసుకోవాలనుకునే దంపతులు, బంధువులు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని జిల్లా బాలల సంరక్షణ విభాగాన్ని సంప్రదించాలని కలెక్టర్ అన్నారు. సంబంధిత అధికారులు దత్తతకు సంబంధించిన నిబంధనలు, అవసరమైన పత్రాలు, చట్టబద్ధ ప్రక్రియలపై పూర్తి సమాచారం అందించి, దత్తత ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వరూపారాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, సంబంధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీధర్‌బాబుపై వ్యాఖ్యలు ఆక్షేపనీయం

టీపీసీసీ కార్యదర్శి, న్యాయవాది పెద్దెల్లి ప్రకాష్

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని టీపీసీసీ కార్యదర్శి, న్యాయవాది పెద్దెల్లి ప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం గోదావరిఖనిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మంథని ప్రాంత అభివృద్ధికి శ్రీధర్‌బాబు విశేష కృషి చేశారని, ప్రజల ఆదరణతో వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు. అలాంటి నాయకుడిపై పుట్ట మధు ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రజలు పలుమార్లు తిరస్కరించినా పుట్ట మధు తన రాజకీయ వైఖరిని మార్చుకోలేదని అన్నారు.తెలంగాణ అభివృద్ధిలో మంత్రి శ్రీధర్‌బాబు కీలక



పాత్ర పోషిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన సేవలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ప్రశంసించారని పేర్కొన్నారు. గోదావరిఖనిలో ఇటీవల జరిగిన ఘటనలకు మంత్రి శ్రీధర్‌బాబుకు ఎలాంటి సంబంధం లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు.భవిష్యత్తులో కూడా నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు కొనసాగిస్తే కాంగ్రెస్ శ్రేణులు తగిన విధంగా స్పందిస్తాయని పెద్దెల్లి ప్రకాష్ హెచ్చరించారు.

మత్తు పదార్థాల వినియోగం ప్రతికూల ఏర్పడతాయి

పెద్దపల్లి, ప్రభాతవార్త: మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ వ్యవస్థ, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి దర్గా ప్రాంగణంలో ఈగల్ ఫోర్స్, అటవీ శాఖ, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం, మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ శ్రీ బి. రామ్ రెడ్డి,ఏసీపీ శ్రీ జి. కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను



నిర్వర్తించాలని సూచించారు. మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా చందపల్లి దర్గా ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరిం చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎసఐ నరేష్, ఈగల్ ఫోర్స్ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక పెద్దలు, గంజాయి వినియోగదారులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్ట మధు దిష్టి బొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

అంతర్గాం, ప్రభాత వార్త :



అంతర్గాం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు పెండ్యాల మహేష్ మాట్లాడారు. పుట్ట మధు అన్నం పెట్టిన వారికి సున్నం పెట్టినట్లు స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాద రావు కుటుంబాన్ని విమర్శిస్తూ నీచంగా వ్యవహరిస్తున్నాడని దుయ్య బట్టారు. ఓ బి. ఆర్. ఎస్. నాయకుడి పై కేసు విషయం లో చట్ట ప్రకారం ముందుకు వెళ్తున్న పోలీస్ అధికారులను విమర్శిస్తూ దానికి ఎలాంటి సంబంధం లేని మంత్రి శ్రీధర్ బాబు పై అనవసరపు విమర్శలకు దిగుతూ పుట్ట మధు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఆరోపించారు.మంథని నియోజక వర్గం లో మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వం జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక పట్టమధుకు మతి బ్రమించిందని అన్నారు. న్యాయ వాది దంపతుల హత్య కేసు లో ఆరోపణలు ఎదుర్కొంటున్నా పుట్ట మధు కు రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.అనంతరం మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతూ మంథని ప్రాంతం లోని పలు కేసుల్లో నేర ఆరోపణలు ఎదుర్కొంటున్న పుట్ట మధు రాజ్యాంగం కోసం మాట్లాడటం దయ్యాలు వేదాలు వలించి నట్లుగా ఉన్నదని విమర్శించారు. అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పెంద్రు హనుమాన్ రెడ్డి,మడ్డి తిరుపతి గౌడ్, గజ్జెల నాగరాజు,జూల లింగయ్య,సర్పంచ్ లు అంగోతు రవినాయక్, మొగిలి, పరమేష్,మల్లేష్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లోనే ఉంటూ సేవలందించాలి

కౌన్సిలర్లకు ఎమ్మెల్యే విజయరమణరావు సూచన

ప్రజా సమస్యల పరిష్కారానికి వార్డు సభలు

ప్రతి వార్డులో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి



సుల్తానాబాద్, ప్రభాతవార్త: ప్రజాప్రతినిధులు ప్రజల్లో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో నిర్వహించిన 1,13,14,15 వార్డు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.వార్డు సభలు ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలు చూపించే వేదికలుగా ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కౌన్సిలర్లు తమ వార్డుల్లో తరచూ పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులే మంచి గుర్తింపు పొందుతారని అన్నారు.ప్రతి వార్డులో తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వార్డు సభల్లో ప్రస్తావించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ రమేష్, తహసిల్దార్ బషీరుద్దీన్, ఇతర శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సహకారం మరువలేనిది

పశువైద్యాధికారి కొమ్మెర మనీషా పటేల్.

మెట్‌పల్లి,ప్రభాతవార్త: పశువైద్య సేవలలో భాగంగా పాడి రైతులు అందించిన సహకారం మరువలేనిదని చౌలమద్ది గ్రామ ప్రాథమిక పశువైద్య అధికారి డాక్టర్ డా. కొమ్మెర మనీషా పటేల్ అన్నారు.మనీషా కోరుట్ల మండలం లోని మాదాపూర్ ప్రాథమిక పశువైద్య కేంద్రానికి బదిలీపై వెళ్లనున్న సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, పశువైద్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం చౌలమద్ది గ్రామంలో ఘ్ననగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పాడిరైతులు మాట్లాడుతూ.. డా. మనీషా పటేల్ వివిధ గ్రామాల్లో పశుసంపద అభివృద్ధికి, పశుపోషకుల సంక్షేమానికి, నాణ్యమైన పశువైద్య సేవల అందించ డంలో విశేష కృషి చేశారని కొనియాడారు.పాడి రైతులకు అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆమె భవిష్యత్ లో సేవా కార్య క్రమాలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.అనంతరం డా. మనీషా పటేల్ మాట్లాడుతూ..చౌలమద్ది గ్రామ ప్రజలు,పాడి రైతులు, గొర్రెల పెంపకదారులు వృత్తి రిత్య తనకు అందించిన ఆప్యాయత,సహకారం మరువలేనివని పేర్కొన్నారు.గ్రామ ప్రజల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు



తెలియజేస్తూ, మాదాపూర్‌లో కూడా ఇదే విధంగా సేవలందించేందుకు కృషి చేస్తానని అన్నారు.అలాగే చౌలమద్ది ప్రాథమిక పశువైద్య కేంద్రానికి ఇన్‌చార్జిగా కూడా తన సేవలను కొనసాగిస్తానని తెలిపారు.అనంతరం గ్రామపంచాయతీ ప్రతినిధులు,పశువైద్య శాఖ సిబ్బంది డాక్టర్ మనీషా ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈకార్యక్రమంలో నాయకులు కనక రాజం, గడ్డం లింగారెడ్డి, కారోబార్ వాసాల రాములు,ఆత్మకూర్ పశువైద్య అధికారి డాక్టర్ అశ్విని, సిబ్బంది రమణయ్య,రమాదేవి,గంగాధర్,దిలీప్ మోహన్, రైతులు, పశుపోషకులు భూమయ్య,అంజయ్య, శేఖర్,గంగాధర్,మల్లేష్ పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డీఎస్పీ రాములు.



మెట్‌పల్లి, ప్రభాతవార్త: సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెటుపల్లి డీఎస్పీ రాములు అన్నారు.మండలంలోని వెల్లుల్ల గ్రామంలో ప్రజాపాలన ప్రత్యేక గ్రామసభ కార్యక్రమం బుధవారం నిర్వహించారు .కార్యక్రమమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ,సైబర్ నేరాల పై అవగాహన,సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత, మాదకద్రవ్యాల నివారణ అంశాలపై ప్రజలకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం డీఎస్పీ రాములు మాట్లాడుతూ..మహిళల భద్రత, రక్షణకు సంబంధించిన చట్టాలు, మహిళల హక్కులు, అత్యవసర



పరిస్థితుల్లో పోలీసుల సహాయం పొందే విధానం గురించి వివరించారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలు పాటించడం,సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండడం, గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు సూచనలు చేశారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు,వాటి నివారణకు సమాజం సహకరించాలని కోరారు.ఎంపిడివో రామకృష్ణ మాట్లాడుతూ..గ్రామాల్లో వర్షాకాలంలో సంభవించే సమస్యలు,పారిశుధ్య నిర్వహణ,పొడి చెత్త-తడి చెత్త వేరు చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.సర్పంచ్ గూడూరు తిరుపతి మాట్లాడుతూ.. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈకార్య క్రమంలో సీఐ సురేష్ బాబు,ఎస్ఐ కిరణ్ కుమార్ గౌడ్,మిషన్ భగీరథ ఏఈ రాజేందర్, పంచాయతీ కార్యదర్శి నారాయణ,ఉప సర్పంచ్ శేఖర్,జీపీఓలు నాగరాణి, రాజేశం,ఏఈఓ మమత, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు పూర్తి

రికార్డు స్థాయిలో వారి ధాన్యం కొనుగోలు

ఒక లక్ష 36 వేల క్వింటాలకు పైగా రికార్డు స్థాయి కొనుగోలు

చొప్పదండి విండో చైర్మన్ మల్లారెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు జరిగాయని, అన్ని సెంటర్లలో కొనుగోలు కూడా పూర్తి అయ్యాయని చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సహకార సంఘం ఆవరణలో సీఈవో కళ్లెం తిరుపతిరెడ్డి, పాలకవర్గం కొనుగోళ్ల వివరాలను తెలిపారు. వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 2026 యాసంగి సీజన్కు గాను మొక్కజొన్న, వారి ధాన్యం కొనుగోలును అత్యంత విజయవంతంగా పూర్తి చేసినట్లు మల్లారెడ్డి తెలిపారు. టి ఎస్ మార్క్ఫెడ్ సంస్థ ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా రైతుల నుండి 52 వేల 292 క్వింటాళ్ల మొక్కజొన్నలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. వరి ధాన్యం సంఘ పరిధిలోని భూపాలపట్నం సెంటర్లో 9681.20 క్వింటాళ్లు, చాకుంట సెంటర్లో 18, 272 క్వింటాళ్లు, చొప్పదండి సెంటర్లో 55,201.60



క్వింటాళ్లు, గుమ్మలాపూర్ సెంటర్లో 6,706 క్వింటాళ్లు, కొలిమికుంట సెంటర్లో 10,130.80 క్వింటాళ్లు, రుక్మాపూర్ సెంటర్లో 20,080 క్వింటాళ్లు, వెదురుగట్టలో 16,545 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగిందని మల్లారెడ్డి తెలిపారు. ఏడు సెంటర్లలో 1,36,617.20 క్వింటాళ్ల వరి ధాన్యం రికార్డు స్థాయిలో కొనుగోలు జరిగాయని విండో చైర్మన్ మల్లారెడ్డి పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయడంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అందించిన సహకారం మరువలేనిదని మల్లారెడ్డి పేర్కొన్నారు. అలాగే జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై డిఎం, డీఎస్ఓ, డి సి ఓ లకు ప్రత్యేక కృతజ్ఞతలు మల్లారెడ్డి తెలిపారు. స్థానికంగా నిరంతరం పర్యవేక్షించిన చొప్పదండి తాసిల్దార్, డీటీలు, ఆర్ ఐ లు, జిపిఓ, లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కు, రవాణాకు సహకరించిన ప్రతి ఒక్కరికి, అహర్నిశలు శ్రమించిన హమాలీలకు, సంఘ సిబ్బందికి, సహకార సంఘాన్ని నమ్మి ధాన్యాన్ని విక్రయించిన రైతు సోదరులందరికీ మల్లారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రికార్డు స్థాయిలో కొనుగోలు జరగడానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

భూపాలపట్నం మాజీ ఉప సర్పంచ్ ను పరామర్శించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, చొప్పదండి మండలం లోని భూపాలపట్నం గ్రామ మాజీ ఉపసర్పంచ్ బైరగోని కిట్టు గౌడ్ తండ్రి ఇటీవల మరణించడంతో బుధవారం కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కిట్టు గౌడ్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, చొప్పదండి మండల బిజెపి అధ్యక్షులు మొగిలి మహేష్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న నందమూరి కుటుంబం

మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని బుధవారం ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు (జూనియర్ ఎన్టీఆర్) కుటుంబ సభ్యులు సందర్శించారు, ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ తల్లి శాలిని నందమూరి, ఎన్టీఆర్ అత్తమ్మ నార్ని మల్లేశ్వరి లు కొండగట్టుకు వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, నార్ని మల్లేశ్వరి హనుమాన్ దీక్ష చేపట్టిన సందర్భంగా కుటుంబ సభలతో కలిసి కొండగట్టు ఆంజనేయ స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చినట్లు తెలిపారు, కాగా నందమూరి కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు, అనంతరం వారు స్వామివారి ఆలయంలో ప్రత్యేక దర్శనాలు పూజలు జరిపిన అనంతరం అర్చకులు వేదోక్త ఆశీర్వాసనలతో స్వామివారి తీర్థ ప్రసాదలను అందించి సత్కరించారు, కాగా నందమూరి కుటుంబం కొండగట్టుకు వచ్చిన నేపథ్యంలో ఆలయానికి వచ్చిన భక్తుల కు ఆకర్షణీయంగా నిలిచింది, కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్, కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు,

మృతుల కుటుంబాలకు అండగా చొప్పదండి ఎమ్మెల్యే

మృతదేహాలను స్వస్థలాలకు తరలించేందుకు దుబాయ్ బయలుదేరిన ఎమ్మెల్యే

మల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

మల్యాల, ప్రభాతవార్త



దుబాయి ఏమిరేట్స్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వలస కార్మికుల కుటుంబా లకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎమ్మెల్యే దిగ్భ్రాంతి చెందారని ఈ మేరకు మృతదేహాలను స్వగ్రామాలకు తరలించేందుకు గాను ఎమ్మెల్యే సత్యం బుధవారం హుటాహుటిన దుబాయ్ బయలుదేరి వెళ్లినట్టు మల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు, ఆగి ఉన్న లారీని మినీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు వ్యక్తులు చనిపోగా, చొప్పదండి నియోజకవర్గం లోని మల్యాల, కొడిమ్యాల తోపాటు మెట్టుపల్లి కి చెందిన వ్యక్తులు దుర్మరణం చెందగా, వారి మృతదేహాలను భారతీయ కన్సులేట్ అధికారులతో మాట్లాడి , మృతదేహాల తరలింపు వేగవంతం చేసేందుకు ఎమ్మెల్యే స్వయానా దుబాయ్ వెళ్లడం జరిగింద నీ, మృతుల కుటుంబాలకను ఆదుకొని గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం అండగా నిలుస్తారని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు,

ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఏం హెచ్ఓ నాగేంద్ర బాబు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఏం హెచ్ఓ నాగేంద్రబాబు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా మండల వైద్యాధికారి ఆ ఫీజాను గర్భిణీ స్త్రీలకు,సంబంధించి,తరచు వచ్చే రోగుల పట్టిక నమోదు వివరాల గురించి ప్రశ్నలు వేశారు. ఈ కార్యక్రమములో మండల వైద్యాధికారి ఆఫీజా,గీతాంజలి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మండలములో ముగిసిన గ్రామ సభలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలు బుధవారంతో ముగిసాయి.మండల కేంద్రముతో పాటు జంగంరెడ్డిపల్లె,తిప్పాపూర్,వెంకట్రావు పల్లె,గొల్లపల్లి ,,సోమారంపేట,ఇ ంపాక,తాల్లళ్లపల్లి గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో పలు శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు.అలాగే గ్రామాల్లో నున్న సమస్యలపై ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకంలోప్రజలు లబ్ధిపొందెలా చూడాలని సర్పంచులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మండల,గ్రామ స్థాయి అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు ఆదేశించారు. టెక్స్‌టైల్ పార్క్‌లోని వివిధ అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేనేత జౌళి శాఖ అధికారులు, పరిశ్రమల శాఖ, ఇరిగేషన్ శాఖ, మిషన్ భగీరథ శాఖలకు చెందిన అధికారులు , టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ బాధ్యులతో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు జారీ చేస్తూ, టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్లాట్ల బదిలీ, ఎన్ఓసీల జారీకి సంబంధించి అందిన అర్హత కలిగిన దరఖాస్తులను వీలైనంత త్వరగా స్టేట్ లెవల్ కమిటీ సమావేశంలో పరిశీలనకు ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కామన్ ఫెసిలిటీ సెంటర్ పై సమగ్ర ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో చేనేత, జౌళి సహాయ సంచాలకులు సంతోష్ కుమార్, ఈఈ మిషన్ భగీరథ ముజాహిబ్ అన్వర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం హన్మంతు, టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ సభ్యులు, యూనిట్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లాలోని వివిధ నీటి పారుదల ప్రాజెక్టులు, రైల్వే లైన్ నిర్మాణం కోసం భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని వివిధ నీటి పారుదల ప్రాజెక్టులు, రైల్వే లైన్ నిర్మాణం, వీటీఏడీఏ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్ట, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట, ఇతర ప్రాజెక్టులు, రైల్వే లైన్ నిర్మాణం, వీటీఏడీఏ తదితర నిర్మాణాలు, ప్రస్తుత పరిస్థితిపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రాజెక్టుల కోసం భూ సేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 108 అంబులెన్స్ సేవల ఆకస్మిక తనిఖీ



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ఉమ్మడి కరీంనగర్ జిల్లా 108 అంబులెన్స్ ల ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీ భూమా నాగేందర్ , రాజన్న సిరిసిల్ల జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్ తో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నిలిపి ఉంచిన 108 అత్యవసర అంబులెన్స్ వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లలో అందుబాటులో ఉండాల్సిన అత్యవసర వైద్య పరికరాలు, మందులు, ఆక్సిజన్ సిలిండర్లు, పరిశుభ్రత, వాహనాల నిర్వహణ, సిబ్బంది హాజరు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది విధుల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతను సమీక్షించారు. సిరిసిల్ల జిల్లాలో 108 సిబ్బంది అందిస్తున్న సేవలు, వారి పనితీరు, వాహనాల నిర్వహణను పరిశీలించిన అనంతరం అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందించడంలో సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు 24 గంటల పాటు నిరంతరాయంగా మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పెద్ది శ్రీనివాస్, జలగం సత్యసాగర్ పడ్నాల అనిల్ కుమార్, భత్తుల రాజు, మొగిలి సుధాకర్ సుధాకర్, యాడారం స్వామి, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో బిజెపి నాయకుల పూజలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

దేశ ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్ల సేవాస్ఫూర్తి పాలన పురస్కరించుకొని మండల బిజెపి నాయకులు బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేశ్ ఆధ్వర్యంలో రామాలయంలోని శ్రీ సీతారామస్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో "సేవే పరమో ధర్మః" అనే భావన స్పష్టంగా కనిపిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధియే లక్ష్యంగా ప్రధాని చేపట్టిన కార్యక్రమాలు సేవాస్ఫూర్తికి నిదర్శనం అన్నారు. నిదర్శనం పేదల సంక్షేమం అంత్యోదయ దృష్టి సమాజంలోని చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ ప్రయోజనాలు అందాలని లక్ష్యంగా పలు పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే నినాదంతో ప్రతి వర్గానికీ అభివృద్ధి చేరేలా కృషి జరుపుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, కార్యదర్శి స్వామి, నాయకులు పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ, బండ దేవయ్య, సర్వోత్తమ్, కిషన్ రావు, శ్రీనివాస్ రాజు, దేవేందర్ యాదవ్, శ్రీనివాస్ చారి, శ్రీనివాస్ లతోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

కులు,కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రధాని బాగోగులు కోరుతూ ప్రత్యేక పూజలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

దేశ చరిత్రలోనే అత్యధిక రోజులు (4399) సేవలందించిన ప్రధానిగా చరిత్రకెక్కిన మోడీ ఆయురారోగ్యాలతో ఉండాలని నాయకులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు.మండలములోని రామోజీపేట శ్రీ సీతారామచంద్రుల దేవాలయంలోఅధ్యక్షులు అనిల్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ పూజారులచే ప్రత్యేక పూజలు,అర్చన చేయించారు.దేశానికి 12 ఏళ్ల సుపరిపాలన అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గొప్ప యోధుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలోనాయకులు కూనబోయిన బాలరాజు,నవీన్,స్వప్న ,పెండ్యాల మేఘవ్వ,అమ్ముల అశోక్,పలమారు రవి, దండ్ల సురేష్,రేగుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త

భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు . బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు అధికారులు,సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అటవీ సంపద క్రమంగా తగ్గిపోతుండటం, పచ్చదనం స్థానంలో కాంక్రీట్ నిర్మాణాలు పెరుగుతుండటం, వాహనాలు , పారిశ్రామిక ప్రాంతాల నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందన్నారు. దీనివల్ల వాతావరణ పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని, సమయానికి వర్షాలు కురవకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం వంటి పరిణామాలు ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు విస్తృత స్థాయిలో మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ద్వారా రాబోయే తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు రవి, మధుకర్, ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్,ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిరిసిల్లలో పెద్ద కాలువ పూడికతీత పనులను ప్రారంభించిన వైస్ చైర్మన్ దార్ల సందీప్



సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో మున్సిపల్ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సిరిసిల్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దార్ల సందీప్ బుధవారం పట్టణంలోని పెద్ద కాలువ పూడికతీత పనులను కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ దార్ల సందీప్ మాట్లాడుతూ వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోకుండా సజావుగా సాగిపోయేలా కాలువలోని మురుగును, పూడికను పూర్తిగా తొలగిస్తున్నట్లు తెలిపారు. భారీ వర్షాలు కురిసినా లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా, ప్రజలకు వరద ముప్పు తప్పించేందుకే ఈ ముందస్తు రక్షణ చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వ్యాపించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, అందువల్ల ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యార్థం మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని, వార్డుల ప్రజలు కూడా పారిశుధ్య కార్మికులకు సహకరించాలని ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

స్మైల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాపల్లి శ్రీకాంత్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

స్మైల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా రాపల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ దిలీప్, కోశాధికారిగా సజ్జనం సురేష్ ఎన్నికయ్యారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికలలో 235 మంది సభ్యుల గాను 190 మంది ఓటింగ్ లో పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా బోడ రవీందర్, పోలింగ్ అధికారులుగా సుధాగోని సురేష్ సబ్బని ప్రకాష్ వ్యవహరించారు. ఇందులో జిల్లా బాధ్యులుగా గాజుల శ్రీనివాస్, మాదాసు రమేష్ లు ఉన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ పరిరక్షణే ఎస్టీయూ ధ్యేయం

పాల్గొన్న జగిత్యాల జిల్లా ఎస్టియు నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వ ఉపాధ్యాయ , విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా స్టేట్ టీచర్స్ యూనియన్ పని చేస్తుందని ఎస్టీయు నాయకులు పునరుద్ఘాటించారు.బుధవారం రాజమండ్రిలో ఆంధ్ర , తెలంగాణ రాష్ట్రాల స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఉపాధ్యాయుల హక్కుల సాధన, విద్యా రంగ పరిరక్షణే ధ్యేయంగా జూన్ 9, 1947 న ఆవిర్భవించిన ప్రతిష్టాత్మక ఉపాధ్యాయ సంఘం "స్టేట్ టీచర్స్ యూనియన్" (ఎస్టియు) విజయవంతంగా 79 వసంతాలు పూర్తి చేసుకుని, 80వ వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. . ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి నగరంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఎస్టీయూ నాయకుల "ఆత్మీయ సమ్మేళన సమావేశం" అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో ఎస్టీయూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్, ప్రధాన కార్యదర్శి పాలెపు శివరామకృష్ణ , రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీర్ణంచ రవీందర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, మేడిపల్లి మండల అధ్యక్షులు నరేందర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు మాట్లాడుతూ, స్వాతంత్ర్యానికి పూర్వమే ఉపాధ్యాయ లోకం కోసం పురుడుపోసుకున్న ఎస్టీయూ సంఘం గడిచిన ఎనిమిది దశాబ్దాలుగా అనేక చారిత్రాత్మక పోరాటాలను నడిపిందని గుర్తుచేశారు. నాణ్యమైన ఉచిత ప్రభుత్వ విద్యను సామాన్యుడికి అందించడంలోనూ, ఉపాధ్యాయుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారంలోనూ ఎస్టీయూ ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలిచిందని కొనియాడారు.ఉపాధ్యాయులకు పే స్కేల్స్ సాధించడమే కాకుండా, వివాదాస్పద అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయించి, సకాలంలో పీఆర్సీ , డీఏ లు ఉపాధ్యాయ లోకానికి అందేలా



చేసిన ఘనత ఒక్క స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యూ) కే దక్కుతుందని నాయకులు ఈ సందర్భంగా గర్వంగా గుర్తుచేశారు. 1947 నుండి నేటి వరకు ఎస్టీయూ సాగించిన రాజీలేని పోరాటాలు, సాధించిన హక్కుల ఉమ్మడి వారసత్వాన్ని కాపాడుకోవడం, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం కోసం నిరంతరం ఎస్టియు పోరాటం చేస్తుందన్నారు.. రెండు రాష్ట్రాల్లోనూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం, మరియు ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించడానికి ఈ ఆత్మీయ సమ్మేళనం దోహద పడిందన్నారు.ఇరు రాష్ట్రాల ఎస్టీయూ నాయకుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసిందని, రాబోయే రోజుల్లో ఉపాధ్యాయుల హక్కుల కోసం, విద్యా రంగ వికాసం కోసం సరికొత్త ఉత్సాహంతో కలిసికట్టుగా పోరాడుతామని నాయకులు స్పష్టం చేశారు. అనంతరం జగిత్యాల జిల్లా శాఖ పక్షాన రాజమండ్రి ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న నాయకులను ఇరు రాష్ట్రాల రాష్ట్ర నాయకులు సదానందం గౌడ్, సాయి శ్రీనివాస్ , మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తదితరులు శాలువ, మెమెంటో తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇరు రాష్ట్రాలకు చెందిన పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాలబ్యూరో-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లాలో ధాన్యం సేకరణలో అవినీతి జరగడంతో పాటు తూక ఎక్కువగా వేసి ధాన్యం కొనుగోలు చేశారని ఈ విషయాలపై మంత్రి లక్ష్మణ్ కుమార్ కు సవాలు విసురుతున్నానని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు..ధాన్యం కొనుగోలుపై జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ప్రెస్ మీట్ నిర్వహించగా, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ సమావేశంలో భాగంగా ధాన్యం కొనుగోలులో వచ్చిన అవకతవకలపై గట్టి తీవ్ర విమర్శలు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ లక్ష్మణ్ కుమార్ ఊ అంటే



రాజీనామా చేస్తా" అనే మాటలు మీకు అలవాటుగా మారాయని, ఎన్నికల సమయంలోనూ ఎన్నికల తర్వాతనూ ఇలాంటి ప్రకటనలు చేయడం సాధారణం కాదని ఆయన విమర్శించారు. ఎన్నికల గెలువక ముందు ఎన్నికల్లో, అలాగే మంత్రి అయిన తరువాత కూడా రాజీనామా చేస్తా లక్ష్మీ నరసింహ స్వామి మీద ఒట్టు పెట్టడం సాధారణంగా మారిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు జగిత్యాల జిల్లా లో ధాన్యం కొనుగోళ్లో అవకతవకలు జరిగింది లక్ష్మణ్ కుమార్ కు కనిపించడం లేదా, అధికారం చెప్పడం లేదా, రైతుల గోడు వినిపించడం లేదా అని ప్రశ్నించారు..లక్ష్మణ్ కుమార్ నువ్వు ఏది చెప్పితే అది నిజం అని అనుకోవాలా సరికాదన్నారు

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

-బడిబాటలో హెచ్ఎం జూపాక సుదర్శన్ అవగాహన

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం నాడు బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం జూపాక సుదర్శన్ నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం.. స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంస్థ కౌన్సిలర్ ప్రణీత ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్, బ్యూటీ పార్లర్ శిక్షణ పొందుతున్న స్వయం సహాయక సంఘాల మహిళా ప్రతినిధులను కలిసి బడిబాటపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకే పంపించాలని కోరారు. తమ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం, ఇంగ్లీష్ మీడియం బోధన, డిజిటల్ ఎడ్యుకేషన్, కిచెన్ గార్డెన్, ప్రభుత్వం



ఉచితంగా అందించే రెండు జతల యూనిఫామ్స్ వంటి వసతులు ఉన్నాయని వివరించారు. తమ పాఠశాల నుండి విద్యార్థులు గురుకుల పాఠశాలలకు సైతం ఎంపికయ్యారని, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు మహిళా సంఘాల సభ్యులు, కమ్యూనిటీ మోటివేటర్లు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ బడిబాట అవగాహన కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ కౌన్సిలర్ ప్రణీత, శిక్షకురాలు రమ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బాణావత్ స్వరూప, కందుకూరు లలిత, గంగిపల్లి మోనిక, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఎస్ హెచ్ జి మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



ఇదెక్కడి సాంప్రదాయం.. సందర్భం లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ

తెలంగాణ సాంప్రదాయాన్ని విస్మరిస్తున్న ఎమ్మెల్యే

రాయికల్ ప్రభాతవార్త: ఇందిరమ్మ చీరల పంపిణీ అంటూ స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హడావుడి చేస్తున్నారని మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావసంత సురేష్ అన్నారు బుధవారం రాయికల్ పట్టణంలో టిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసంత సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు పండుగలకు ఏదైనా ముఖ్యమైన పర్వదినం చూసుకొని చీరలు సారే పెట్టడం తెలంగాణ సాంప్రదాయం. కానీ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఏ సందర్భం లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ అంటూ నియోజకవర్గ మహిళలను ఆగమాగం చేస్తున్నారన్నారు. గత నాలుగు రోజుల క్రితం జగిత్యాల పట్టణంలో ఇందిరామ్మ చీరలు పంపిణీ చేస్తామని మహిళలను ఆధార్ కార్డు తీసుకొని రావాలని ఒక ఫంక్షన్ హాల్ లో గంటల తరబడి కూర్చోబెట్టి చివరకు పంపిణీ ప్రోగ్రాం రద్దు చేయించారు. చీరలు అంటే మహిళలకు అమితమైన ప్రేమ. మహిళల బలహీనతను పట్టుకొని ఇందిరమ్మ చీరలు ఆశ చూపి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వసంత విమర్శించారు పండుగలు ఏమీ లేకుండానే ఇందిరమ్మ చీరల పంపిణీ ఏంటో దాని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో ఎమ్మెల్యేకే తెలియాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మరియు మండల అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్ బర్కాం మల్లేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మరంపెల్లి రాణి సాయి కుమార్ ఉదయశ్రీ నాయకులు రామపతి రావు రాజేందర్ గౌడ్ ప్రశాంత్ రావు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ మీడియా చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువనేత వెలమ మహిపాల్ రెడ్డి

బీర్‌పూర్ ప్రభాత వార్త



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్‌లో ఘనంగా జరిగాయి. ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా, బీర్పూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు వెలమ మహిపాల్ రెడ్డి గాంధీభవన్‌లో సామ రామ్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సామ రామ్మోహన్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి ఆకాంక్షించారు.

గంగమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న దావ వసంత సురేష్

రాయికల్ ప్రభాతవార్త:జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజిపేట గ్రామంలో గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన గంగమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ .ఈ కార్యక్రమంలో రాయికల్ బిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ ,మండల పట్టణ కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు ఉదయశ్రీ, మారంపల్లి రాణి సాయికుమార్ , మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, నాయకులు గోపి రాజిరెడ్డి ,ప్రశంతరావు,సాగర్ రావు ,రమాపతిరావు, సంతోష్ రావు, ఎనుగంటి రాములు, హరీష్ రావు ,సత్యంగౌడ్, రాజేందర్ గౌడ్, కోలరాజు, ఎనుగంటి రవి, రాజేశ్వర్ రావు వార్డు సభ్యులు జల మరియు గంగపుత్ర సంఘం సభ్యులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



శుభ్రతతోనే వ్యాధులు నివారణ

జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:శుభ్రతతోనే వ్యాధులు నివారించవచ్చని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాలలో ప్రజాపాలన వార్డు సభలలో పాల్గొని లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, చైర్పర్సన్ సమీండ్ల వాణి.జగిత్యాల పట్టణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం నిర్వహించిన వార్డు సభలు మరియు ఇందిరమ్మ చీరల



పంపిణీ కార్యక్రమాలు పట్టణంలోని పలు వార్డులలో ఏర్పాటు చేసిన వార్డు సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని, దీంతో చెత్త నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగుతుందని అన్నారు.

ఘనంగా సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ జన్మదిన వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ జన్మదిన వేడుకలను బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



జన్మదిన వేడుకల సందర్భంగా గ్రామ సర్పంచ్ సత్యనారాయణ వార్డు సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేవట్టారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్, వార్డు సభ్యులు మాట్లాడుతూ సర్పంచ్ సత్యనారాయణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సేవలందిస్తూ ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప్పు శారద రవీందర్, చుక్క శ్రీనివాస్, కొట్టే జోష్నా మల్లేశం, రాపాక మధుకర్, నగునూరి సంపత్, కొమ్ము గల్ల కవిత అశోక్, పాదం సందీప్, వీర్ల కోటేష్, తొంటి కోమలత తిరుపతి, యువజన నాయకులు అమ్ముల స్వామి, అజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హుజురాబాద్ నూతన ఆర్డీఓ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా (ఆర్డీఓ) బాధ్యతలు స్వీకరించిన నాయక్ వాడి జల కుమారి బుధవారం జిల్లా కలెక్టర్ చిత్రా



మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జల కుమారి కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హుజురాబాద్ డివిజన్ పరిధిలోని పరిపాలనా అంశాలు, రెవెన్యూ శాఖ పనితీరు, ప్రభుత్వ కార్యక్రమాల అమలు తదితర విషయాలపై చర్చించారు. హుజురాబాద్ డివిజన్‌లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

హుజురాబాద్ గుండ్ల చెరువు మత్తడి ఎత్తు తగ్గించాలి

-- కలెక్టర్‌కు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వినతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని గుండ్ల చెరువు మత్తడి ఎత్తు ఎక్కువగా ఉండటం వల్ల ప్రతి వర్షాకాలంలో బ్యాక్ వాటర్ వచ్చి పోచమ్మవాడతో పాటు పలు కాలనీలు జలమయమవుతున్నాయని, అలాగే చెరువు వెనుక భాగంలో ఉన్న వందలాది ఎకరాల రైతుల పంట భూములు నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లుతోందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ మత్తడి ఎత్తును తగ్గించి, నీటి ప్రవాహం సక్రమంగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన బాధిత రైతులు, స్థానిక ప్రజలు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజల, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ఈ సమస్య తీరే వరకు నిరంతరం పోరాడుతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి కొండంత అండ

-- కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో సముచిత స్థానం

-- హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుండి తిరుగులేని శక్తిగా మార్చేందుకు, రాబోయే రోజుల్లో ప్రతి పల్లెలోనూ పార్టీ జెండాను ఎగురవేసేందుకు నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి కీలక సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. హుజురాబాద్ పట్టణ,



మండల పరిధిలోని వార్డు అధ్యక్షులు, గ్రామ శాఖల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలతో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక విస్తృత స్థాయి సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రాబోయే రోజుల్లో పార్టీ పరంగా చేపట్టాల్సిన పలు కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, క్రమశిక్షణతో ఉంటూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించే సామాన్య కార్యకర్తకు సైతం పార్టీలో అత్యున్నత భవిష్యత్తు ఉంటుందని, కష్టపడే ప్రతి ఒక్కరికీ రాబోయే రోజుల్లో సముచిత స్థానం దక్కుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రవేశపెడుతున్న అనేక రకాల విప్లవాత్మక పథకాలను సమాజంలో ఉన్న చివరి వ్యక్తి వరకు చేర్చాల్సిన గురుతర బాధ్యత ప్రతి కాంగ్రెస్ సైనికుడిపై ఉందని ఆయన గుర్తుచేశారు. నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా త్వరలోనే బూత్ స్థాయి కమిటీల ఏర్పాటుతో పాటు, ఆయా కమిటీల సభ్యులకు పూర్తి స్థాయి అవగాహన సదస్సులు నిర్వహించబోతున్నామని ఈ సందర్భంగా ప్రకటించారు. రాబోయే కాలంలో ప్రభుత్వం మరిన్ని నూతన సంక్షేమ పథకాలను ప్రారంభించనుందని, వాటిని అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా వార్డు, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మేకల తిరుపతి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, సీనియర్ నాయకురాలు రాధతో పాటు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

హుజురాబాద్‌లో ఘనంగా మోడీ 12 ఏళ్ల పాలన వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని స్థానిక రామాలయం, శివాలయాల్లో బుధవారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు సంయుక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించి విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో స్వామివార్లకు అర్చనలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ... దేశ సేవలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అద్భుతమైన, విజయవంతమైన పాలనను సాగిస్తున్నారని కొనియాడారు. ఆయన సమర్థవంతమైన నాయకత్వంలో భారతదేశం అంతర్జాతీయంగా మరింత బలోపేతం కావాలని, దేశం మరింత ప్రగతి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షిస్తూ ఈ పూజలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, కౌన్సిలర్లు దామెర అనూష, కొండ ప్రశాంతి, కొలుగురి సుమలత, నల్ల సుమన్, యాంసాని శశిధర్, దామెర అనురాగ్, మంచికట్ల మురళి, సుమన్, నరాల రాజశేఖర్, యాళ్ల సంజీవ రెడ్డి, కొలిపాక వెంకటేష్, ఎర్ర శ్రీధర్, మోటపోతుల రాకేష్, క్యాస వెంకటేష్, నీలం రవీందర్, విజయ్, రామచంద్రం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



కరీంనగర్ వార్త

రాజపల్లిలో కాంగ్రెస్, బిజెపిలకు భారీ షాక్

-- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన ముఖ్య నేతలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. హుజురాబాద్ మండలం రాజపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలకు గుడ్‌బై చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బుధవారం వీరంతా అధికారికంగా భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాజపల్లి గ్రామ సర్పంచ్ కటుకూరి మల్లారెడ్డి మాట్లాడుతూ... హుజురాబాద్ ప్రాంత సమగ్ర అభివృద్ధి కేవలం గులాబీ జెండాతోనే సాధ్యమని ఆయా పార్టీల నేతలు బలంగా నమ్మారని, అందుకే స్వచ్ఛందంగా బిఆర్ఎస్‌లో చేరారని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో గులాబీ జెండా మరల ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. రాజపల్లి గ్రామ సర్పంచ్ కటుకూరి మల్లారెడ్డి, జూపాక సింగిల్ విండో చైర్మన్ అలుమల్ల శ్యాం సుందర్ రెడ్డిల ప్రత్యేక ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. బిఆర్ఎస్ గూటికి చేరిన వారిలో బిజేపీకి చెందిన ఉప సర్పంచ్ శనిగరం అయిలయ్య, బిజెపి బూత్ అధ్యక్షుడు ఈర్ల రాజు, ప్రముఖ నాయకులు ఈర్ల ప్రవీణ్, మునిగాల పోచయ్య, శనిగరపు సమ్మయ్య, నోముల కరుణాకర్, పత్తి శ్రీనివాస్ రెడ్డి, శనిగరపు రవి ఉన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షుడు ఎండి. రమీజ్, రాజపల్లి కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జీ చెవుల సాయి కుమార్ సహా పలువురు కార్యకర్తలు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ భారీ చేరికల కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ గందె శ్రీనివాస్, ఇరుమల్ల సురేందర్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

-- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ లో సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ పై నాయకులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడంలో ప్రతి నాయకులు తమ బాధ్యతగా భావించి పూర్తి చేయాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామాలు, వార్డుల స్థాయిలో విస్తృతంగా నిర్వహించి ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా కృషి చేయాలని కోరారు. బూత్ స్థాయిలో బిఎల్ఓ లు చురుకుగా పనిచేసి ఓటరు జాబితాల సవరణ, పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సర్పంచులు, కౌన్సిలర్లు, సర్పంచ్ అభ్యర్థులు, కౌన్సిలర్ అభ్యర్థులకు పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పని చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జూన్ 12న జమ్మికుంట ఎంపిఆర్ గార్డెన్ లో నిర్వహించనున్న సభకు మాజీ మంత్రి టి. హరీష్ రావు హాజరు కానున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామాభివృద్ధికి పెట్టిన ఖర్చులు.....

బిల్లులను అడ్డుకుంటున్న ఎం పి ఓ.....

ఆవేదన వ్యక్తం చేసిన సర్పంచ్.

వీణవంక, ప్రభాత వార్త:

గ్రామాభివృద్ధి కోసం చేసిన ఖర్చులను , ఎం పి ఓ సురేందర్ బిల్లు లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని మండలములోని బేతిగల్ గ్రామ



సర్పంచ్ చొప్పరి సారమ్మ సారయ్య ఆవేదన వ్యక్తం చేశారు..బుధవారం వీణ వంక మండల ప్రజాపరిషత్ కార్యాలం ముందు సర్పంచ్ తో సర్పంచ్ భర్త సారమ్మ సారయ్య లు విలేఖర్ల సమావేశములో మాట్లాడుతూ గ్రామములో పారిశుద్ధ్య పనులు,పైప్ లైన్,వాటర్ ప్లాంట్ లాంటి తో నేటి వరకు సుమారు మూడు లక్షల రూపాయాలు ఖర్చు చేశామని, ఈ పెట్టిన ఖర్చులును లక్ష లోపు ఎంబి లేకుండా తీసుకొనే అవకాశమున్న మండల పరిషత్ అధికారి కి బిల్లులు సమర్పించి న ఇబ్బందులకు గురిచేస్తున్నాడని,గ్రామములో పేరుక పోయిన సమస్యలున్న డబ్బులు రాకపోవడంతో ఎ లాచేస్తామని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే జిల్లా అధికారులు స్పందించి బిల్లులు ఇప్పించకుంటే దీక్షకు పూనుకొంటానని హెచ్చరించారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...

మొక్కలు నాటిన....ఎస్సై .

వీణవంక , ప్రభాత వార్త:

నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై ఆవుల తిరుపతి అన్నారు. బుధవారం మండలములోని కనపర్తి గ్రామములో ప్రజా పాలన....ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామములో ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై గ్రామ సర్పంచ్ మహాకల ఉమా శ్యామ్ సుందర్ రెడ్డితో మొక్కలు నాటారు.దీనికి ముందు ఆయన గ్రామస్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలకు బానిస లై జీవితాలను సర్వనాశనం చేసుకొంటున్నారని అన్నారు.అంతే కాకుండా దేశ భవిష్యత్తు యువత మీద ఆధారపడి ఉందన్నారు.యువత బెట్టింగులు,ఆన్లైన్ ఆటలు, సెల్ ఫోన్లకు అతుక్కుపోకుండా ,ఏదో క్రీడను ఎన్నుకొని, దానిలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తే గ్రామస్థులు సమాచారమివ్వాలని,వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎలబాక నవీన్,ఉప సర్పంచ్ వర్లపల్లి బొందయ్య, వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.





మంత్రి శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి పుట్ట మధుకు లేదు..

కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు లేదని శ్రీపతి నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ యాదవ్ లు ఒక ప్రకటనలో అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మహానేత శ్రీధర్ బాబు అని అన్నారు. అటువంటి నేతపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ లో ఉంటూ ఎన్నో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చరిత్ర నీదని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నువ్వు చేసిన అరాచకాలను బయటపెట్టి కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నిజాయితీ గల నాయకుడిని విమర్శిస్తే ప్రజాక్షేత్రంలో తిరగనీయబోమని శ్రీధర్ బాబు ను విమర్శించే స్థాయి నీకు లేదని ఆయన హెచ్చరించారు. బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని కాంగ్రెస్ నాయకులు శ్రీపతి నరేష్, శ్రీకాంత్ లు హెచ్చరించారు.



జమ్మికుంట పట్టణ అభివృద్ధే లక్ష్యం.....

వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు... ..

చైర్మన్ ప్రశాంత్ కుమార్, కమిషనర్ మల్లికార్జున స్వామి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డ్ సభలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తెలిపారు. బుధవారం 1,2,8,9,11,13,14,15,16వ వార్డుల్లో నిర్వహించిన వార్డ్ సభల్లో వారు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మాట్లాడుతూ వార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే జల్ సంచయ్ - జల్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.వార్డుల్లో డ్రైన్ల పూడికతీత, శుభ్రపరిచే పనులు, రుతుపవనాల సన్నద్ధత, తాగునీటి సరఫరా నిర్వహణ, నీటి నిల్వల నివారణ, పారిశుధ్య చర్యలు, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు, నిర్వహణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన అభివృద్ధి, పారిశుధ్య పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు,వార్డు అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి.....

జమ్మికుంట సీఐ సుధగాని రామకృష్ణ గౌడ్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జమ్మికుంట సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ అన్నారు.ప్రజా పాలనప్రగతి ప్రణాళికను పురస్కరించుకుని జమ్మికుంట మండలంలోని పెద్దపల్లి గ్రామంలో బుధవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి 100 మొక్కలను నాటారు.మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, సామాజిక బాధ్యతను ప్రోత్సహించడం, రహదారి భద్రతా చర్యలపై చైతన్యం కల్పించారు. మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని"అరైవ్ అలైవ్" రహదారి భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి, క్షేత్ర సహాయకుడు గ్రామ ప్రజల సమక్షంలో జరిగాయి. వీరందరూ ఈ అవగాహన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని మద్దతు తెలిపారు.



మార్కెట్ సాధారణ సమావేశానికి హాజరైన మున్సిపల్ చైర్మన్..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అధ్యక్షతన నిర్వహించగా బుధవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్



కుమార్ (దిలీప్) పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద మార్కెట్లో ఒకటైన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో రైతులకు అన్ని విధాలుగా పాలకవర్గం అండగా ఉంటుందని, రానున్న వర్షాకాలం వేసేటువంటి పంటలకు సంబంధించిన విత్తనాలు నాణ్యమైనవి ఎంచుకొని మంచి దిగుబడి వచ్చేటువంటి పంటలను ఎంచుకోవాలన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించి మంచి దిగుబడితో కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని రైతులకు సూచించారు. అనంతరం జమ్మికుంట నుండి బదిలీపై వెళ్తున్న ఉద్యోగి విజయ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, డైరెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

మండల విద్యాధికారి కి... .... గ్రామస్థుల వినతిపత్రం.

వీణవంక , ప్రభాత వార్త:

వీణవంక మండల విద్యాధికారి ఎస్.శోభారాణి కి బుధవారం మండలములోని మల్లన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను



పున:ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని బుధవారం గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి తో పాటు గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు .గత రెండు సంవత్సరాల క్రితం విద్యార్థుల సంఖ్య పడిపోవడంతో పాఠశాలను అధికారులు మూసివేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేట్ విద్యా సంస్థ లలో ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని ,ఫీజులు చెల్లించ లేని పేద పిల్లలకోసమైన పాఠశాలను నడిపించాలని,తగిన సహాకారముంటుందని మల్లన్నపల్లి గ్రామస్థులు ఏకగ్రీవ తీర్మానాన్ని విద్యాధికారి కి అందజేశారు.



పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి

-పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల నేపథ్యంలో, రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని హనుమంతునిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సభకు పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అరైవ్ అరైవ్ సదస్సులో ఆయన పాల్గొని రోడ్డు సేఫ్టీ, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ధరించడం, మైనర్ డ్రైవింగ్ నివారణ, నిర్లక్ష్యపు డ్రైవింగ్, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై గ్రామస్తులకు సమగ్రంగా వివరించారు. పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాణాల కంటే వేగం ముఖ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా ఇళ్లకు చేరాలన్నారు. ప్రస్తుతం మాదకద్రవ్యాల వ్యసనం యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, డ్రగ్స్‌కు అలవాటు పడిన పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనించిన వెంటనే తల్లిదండ్రులు, గురువులు స్పందించాలని



కోరారు. ఇంట్లో వస్తువులు ధ్వంసం చేయడం, తల్లిదండ్రులను బెదిరించడం, అవసరం లేని డిమాండ్లు చేయడం, మానసిక ఒత్తిడికి గురిచేయడం లాంటి లక్షణాలు ఉంటే భయపడకుండా పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని, పోలీసుల కౌన్సెలింగ్‌తో పాటు వైద్య నిపుణులు, మనోవైద్యుల సహాయంతో పిల్లలను సరైన మార్గంలో నడిపిస్తామని భరోసా ఇచ్చారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసి ప్రాధాన్యత ఇస్తోందని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎసఐ శ్వేత, ఆరోగ్య శాఖ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు, విద్యాశాఖ ప్రధానోపాధ్యాయులు, నీటిపారుదల శాఖ అధికారులు, విద్యుత శాఖ సహాయ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం

-ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో రాజ్యాంగానికి పాలాభిషేకం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ పట్టణంలోని ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్డు వద్ద కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో, ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ ఆసిఫ్ ఆధ్వర్యంలో రాజ్యాంగానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు రాజ్యాంగ పరిరక్షణకు తమ అంకితభావాన్ని వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు, డీసీసీ అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇటీవల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం సరికాదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపై ఉందన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వారి కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారులపై వ్యక్తిగత స్థాయిలో చేసిన వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతికి విరుద్ధమని విమర్శించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి వ్యక్తిగత దూషణలకు దిగడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు.బీసీల సాధికారత, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతోందని పేర్కొన్న ఆయన, ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలను మానుకోవాలని సూచించారు. రాజకీయాల్లో హుందాతనం పాటించాలని, లేకపోతే ప్రజలే ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు, డీసీసీ అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్, ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసిఫ్ పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చకుర్తి రమేష్, కార్పొరేటర్లు వెంగళ బాపు, కవిత వెంకట్ రెడ్డి, మెరుగు అభిషేక్, ఎండీ రహీం, లంబు కిషన్ రెడ్డి, కంది ఆంజనేయులు, నరసింహారెడ్డి, లవన్ ప్రసాద్, హరి తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎస్ఐకి ఘన సన్మానం

-ప్రజల ప్రేమే నా బలం -ఎస్సై డీకొండ రమేష్

ఓదెల, ప్రభాతవార్త:

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన కాలంలో ఓదెల మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, జర్నలిస్టులు అలాగే పోలీసు సిబ్బంది తనకు అందించిన ప్రేమ, గౌరవం, సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని ఎస్సై డీకొండ రమేష్ తెలిపారు బదిలీపై వెళ్తున్న ఎస్సై దీకొండ రమేష్ ను సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు సన్మానించారు వారితో పాటు పలువురు నాయకులు సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓదెల మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు యువత నాయకులతో ఎంతో ఆప్యాయంగా ఉంటూ సమస్యల తో పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారి సమస్యలను పరిష్కారం చేయడానికి ఎంతో దోహదపడ్డారని వారి సేవలు మండల ప్రజలు ఎంతో గుర్తు పెట్టుకుంటారని అన్నారు అనంతరం ఎస్సై కొండ రమేష్ మాట్లాడుతూ ఉద్యోగ చేసేటప్పుడు బదిలీ అనేది ఇప్పటికీ ఉండేదని అందరూ గమనించాలని నాకు మండల ప్రజలు నాయకులు పోలీస్ సిబ్బంది అలాగే పై అధికారులు ఎంతో సహకరించాలని అలాగే ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి విధులు నిర్వర్తించానని చెప్పారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు రాత్రింబవళ్లు కృషి చేస్తారని, ఆ



క్రమంలో ప్రజల నుంచి లభించిన ఆదరణ తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు.ఓదెల మండల ప్రజలు చూపిన ఆప్యాయత, ప్రేమాభిమానాలు తన జీవితంలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల సహకారం వల్లనే సమర్థవంతంగా విధులు నిర్వహించగలిగానని, భవిష్యత్తులో కూడా ఎక్కడ విధులు నిర్వహించినా ప్రజాసేవకే అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఓదెల మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, పోలీసు సిబ్బందికి, జర్నలిస్టులకు అలాగే శ్రేయోభిలాషులకు ఎస్సై డీకొండ రమేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు, సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేశ్వర్లు, ఎస్సై సిహెచ్ సన్నత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,ఏఎస్ఐ లు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పెద్దాపూర్ లో గ్రామసభ

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో రెవెన్యూ,విద్యుత్,అగ్రికల్చర్,వైద్య ఆరోగ్య సంబంధించిన సమాచారాన్ని పలు శాఖల అధికారులు వివరించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారిని ఏవో మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావం పై రైతులకు అవగాహన కల్పించారు.రైతులు నష్టపోకుండా స్వల్పకాలిక రకాలు అయినా పంటల సాగు పై అవగాహన కల్పించారు.ఎంపీఓ తడి చెత్త,పొడి చెత్త వేరు చేసి జిపి



సిబ్బందికి అందించాలని అవగాహన కల్పించారు.డాక్టర్ సంపత్ రెడ్డి ఆరోగ్యపరంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రతి ఒక్కరూ సుచి శుభ్రతను పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,ఉప సర్పంచ్ జె కె యాదవ్,ఎంపీ ఓ శేషయ్య సూరి,మిషన్ భగీరథ ఏఈ శివప్రసాద్,కరెంట్ ఏఈ హరీష్,నీటిపారుదల శాఖ ఏఈ అమర్ జి,మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష, పంచాయతీ కార్యదర్శి సతీష్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,మహిళా సంఘాల సీఏ లు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

రైతు గుర్తింపు కార్డు ఉంటేనే ప్రభుత్వ పథకాలకు అర్హులు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలంలోని పెద్దాపూర్,తేలుకుంట,చీమలపేట్, నాగులపల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో భాగంగా నేల సంరక్షణ,సేంద్రియ వ్యవసాయం ఎరువుల సమతుల్య వినియోగం ఫార్మర్ రిజిస్ట్రీ వంటి అంశాల మీద అవగాహన కల్పించినట్టు మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష తెలిపారు.ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడుతూ యూరియా కొనుగోలు చేయాలాన్న కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలన్నా ప్రతి ఒక్క రైతు రైతు గుర్తింపు కార్డు కలిగి ఉండాలని సూచించారు.నేల ఆరోగ్యం పరిరక్షణ లో భాగంగా పంట ఆవశేషాలు కాల్చకుండా భూమిలోనే రొటావేటర్ లేదా మల్చర్ సహాయంతో భూమిలో కలియ దున్నడం వల్ల నేల సారవంతం అవుతుందని అలా కాకుండా పంట ఆవశేషాలను కాల్చడం వల్ల భూమిలో సహజంగానే ఉండే పోషకాలు పంటకు మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోయి నేల నిస్సారం చెంది పంట దిగుబడి మీద ప్రభావం చూపిస్తుందని వివరించారు.ఎల్ నీనో ప్రభావం వలన కలిగే నీటి ఎద్దడి దృష్ట్యా నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు తొగరు శ్రీనివాస్,నాంపల్లి సంపత్ కుమార్,ఉప సర్పంచులు జె కె యాదవ్,దావు సంపత్ రెడ్డి,ఎంపిఓ శేషయ్య సూరి,మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి,వివిధ గ్రామాల పాలకవర్గం సభ్యులు,నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి అండగా

వ్యాల్ల హరీష్ రెడ్డి

శివకుమార్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పెద్దను కోల్పోయి దుఃఖంలో ఉన్న పేద కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి అండగా నిలిచారు.మాతంగి కాలనీకి చెందిన సింహరాజు శివకుమార్ గత నెల 30న ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడగా, ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందని తెలుసుకున్న హరీష్ రెడ్డి మానవత్వంతో ముందుకు వచ్చి సహాయం అందించారు.శివకుమార్ పెద్దకర్మ సందర్భంగా మాతంగి కాలనీ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వ్యాల్ల హరీష్ రెడ్డి, కుటుంబ సభ్యులకు రూ.10,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ కుటుంబ సభ్యులు తమ కష్టకాలంలో అండగా నిలిచిన హరీష్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ, అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించడం హరీష్ రెడ్డి ప్రత్యేకత అని స్థానికులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంకల దేవేందర్, బూరుగు వంశీకృష్ణ, జెట్టి చందు, రాచర్ల సాగర్, వెజ్జ సదన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

యువత రోడ్డు ప్రమాదాల

నివారణ పై అవగాహన ఉండాలి

చిన్న చిన్న తప్పులతో ప్రమాదాలకు

కారణం అవుతున్నాయి

తల్లిదండ్రులకు మనో వ్యధ

కల్పించవద్దు

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాలు చిన్నచిన్న తప్పిదాల వల్లనే ఎక్కువగా జరుగుతున్నాయని, ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే రోడ్డు ప్రమాదాలు నివారించడానికి అవకాశం ఉంటుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి నియోజకవర్గం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమల్లో భాగంగా 14 వార్డుల కు సంబంధించిన సభలలో ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో ఉద్దేశించి



ఎమ్మెల్యే సత్యం మాట్లాడారు. సహజ మరణాల తర్వాత అత్యధికంగా మరణాలు కోల్పోయేది ఈ రోడ్డు ప్రమాదాల వల్లనే, తెలంగాణ రాష్ట్రంలో నగటున 7వేలకు పైగా మంది మరణిస్తున్నారంటే, ఎంత నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారు అర్థం అవుతుందన్నారు. ఎందుకు ఇంత నిరక్ష ్యం అర్థం కావడం లేదు. ఒక కుటుంబంలో వ్యక్తులను కోల్పోతే ఆ కుటుంబం అంతా ఆగం అయిపోతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరి హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనాల్లో వెళ్లేవారు తప్పనిసరి సీట్ బెల్ట్ ధరించాలని ఎమ్మెల్యే కోరారు. చొప్పదండి పట్టణంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంది, ప్రజలు జాగ్రత్తగా వాహనాలపై వెళ్ళాలని కోరారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం, పోలీస్ శాఖ అందించే ట్రాఫిక్ రూల్స్ను పాటించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రోడ్డు ప్రమాదాల నివారణపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారని, అందులో భాగంగానే ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రోడ్ సేఫ్టీ కార్యక్రమాలపై సభలు సమావేశాలు నిర్వహిస్తూ అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకొని ప్రమాదాల నివారణకై కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ ఐ జి రమేష్ నాయుడు, జాయింట్ కలెక్టర్ అశ్విని తానాజీ, కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, కనుమల్ల రాజశేఖర్, ఒలగొత్తుల సురేష్, వడ్నూరి అనూష శ్యాంసుందర్, కొత్త సుమలత గంగారెడ్డి, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు తో పాటు పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పిల్లలు చేసే యాక్సిడెంట్లకు తల్లిదండ్రులే కారణం

పిల్లలు క్రమశిక్షణ లేకనే ప్రమాదాల

బారిన పడుతున్నారు

డ్రైవింగ్ లైసెన్స్ మంజూరి ట్రాన్స్పోర్ట్

అథారిటీ బాధ్యతే

పదే పదే రోడ్డు ప్రమాదాలు

జరుగుతున్న నిరక్ష్యం వీడేది లేదు

యువత అర్థం చేసుకుంటేనే

ప్రమాదాలు నివారించుకోవచ్చు

రోడ్ సేఫ్టీ, రైల్వే

ఐజి రమేష్ నాయుడు

చొప్పదండి,ప్రభాతవార్త:

పిల్లలకు చిన్నతనం నుండే సెల్ ఫోన్లు, ఐఫోన్లు, టూ వీలర్స్ వాహనాలు వాడేందుకు తల్లిదండ్రులు అనుమతులు ఇవ్వడం వల్లనే పిల్లలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని, పదేపదే వారి కళ్ళముందే అజాగ్రత్తతో, నిరక్ష ్యంగా, ట్రాఫిక్ రూల్స్ పాటించక వాహనదారులు వ్యవహరిస్తుండడం వల్లే యాక్సిడెంట్లు జరుగుతున్నప్పటికీ, పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లలు ఏమి చేస్తున్నారో, ఎటు పోతున్నారు కూడా పట్టించుకోకపోవడం వల్లనే చాలా ప్రమాదాలు జరిగి మరణించడం, అంగవైకల్యం బారిన పడటం జరుగుతుందని, ఇప్పటికైనా తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండి వారిని ఎల్లప్పుడూ కనిపెడుతూ, వారి పట్ల శ్రద్ధ తీసుకొని క్రమశిక్షణ కల్పిస్తే ప్రమాదాల నివారణ తగ్గుతుంది తప్ప, పోలీసు శాఖ, ప్రభుత్వాలు ఎన్ని సమావేశాలు ఏర్పాటు చేసే ఇలాంటి అవగాహనలు కల్పించిన ఫలితం ఉండదని రోడ్ సేఫ్టీ, రైల్వే ఐజి రమేష్ నాయుడు పేర్కొన్నారు . ఈ మేరకు చొప్పదండి



పట్టణంలోని జి ఆర్ ఆర్ గార్డెన్స్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చొప్పదండి పట్టణంలోని 14 మునిసిపల్ వార్డుల పరిధిలో జరిగిన కార్యక్రమానికి రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రతపై ఎన్నిసార్లు అవగాహన కల్పించిన ఇప్పటికీ వాహనదారులకు రూల్స్ తెలవదు, ఎటువైపు వెళ్ళాలో తెలువది, హెల్మెట్ పెట్టుకోవడం తెలవదు, సీటు బెల్టు పెట్టుకోవడం తెలవదు, లెఫ్ట్ పోవాలో రైటు పోవాలో తెలవదు, ఇలాంటి పరిస్థితుల్లో ప్రమాదాలు సంభవించవా? అని ప్రశ్నించారు. అందుకే లైసెన్స్ ఇచ్చేటప్పుడు తప్పనిసరి ట్రాన్స్పోర్ట్ అధికారులు అన్ని చెక్ చేయాలి, డ్రైవింగ్ లైసెన్సు ఇచ్చే ముందు డ్రైవింగ్ వస్తదా, రూల్స్ తెలుస్తాయా, వాహనం నడిపే విధానం సక్రమంగా ఉందా లేదా అనేది ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ తప్పనిసరి పూర్తిస్థాయిలో పరిశీలించాలి, ట్రాన్స్పోర్ట్ అధికారులు డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే ముందే కఠినమైన విధానాలు పాటించాలని అప్పుడే నిజమైన డ్రైవింగ్ లైసెన్సులు పొంది, జాగ్రత్తగా డ్రైవింగ్ చేయటానికి అవకాశం ఉంటుందన్నారు. వెహికల్ చెకింగ్ చేసేటప్పుడు వాహనదారుల వద్ద సైరా అయిన పత్రాలు ఉండవు, డ్రైవింగ్ లైసెన్సు ఉండదు, లైసెన్సు ఏమైంది అంటే నేను తీసుకోలేదు అంటాడు, ఎందుకు తీసుకోలేదంటే తీసుకోలేదు అంతే అని సమాధానం ఇస్తారు, మరో ప్రక్క గ్రామీణ ప్రాంతాల్లో ట్రాక్టర్ డ్రైవర్లు, టిప్పర్ డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండడమే జరగదు. ఇలాంటివారు డ్రైవింగ్ చేస్తే ఇక ప్రమాదాలు సంభవించకుండా ఎలా ఉంటాయని ప్రశ్నించారు. ఆరో ప్రక్క కాలం చెల్లిన వాహనాలు ఉంటాయి, వాటికి పాత్రలు ఉండవు, కండిషన్ లో ఉండవు, ఎప్పుడు వీలు ఊడిపోతుందో కూడా తెలవదు, వీటిని పరిశీలించాల్సింది ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఏ కదా? వారు ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని అప్పుడే ప్రమాదాలు సంభవించకుండా అవకాశం ఉంటుందన్నారు. కొందరు అప్పటికప్పుడే డబ్బులు సంపాదించాలి అనే ఆతృతతో సమయం అనేది తెలవకుండా అత్యంత స్పీడుగా, రాష్ గా, అజాగ్రత్తగా డ్రైవ్ చేస్తూ ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రమాదాలు సంభవిస్తుంటాయి, మరికొందరు వాహనాల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటారు, ఇలాంటి పరిస్థితుల్లో డ్రైవింగ్ చేసేవారికి తీవ్ర ఇబ్బందిగా మారి, అకస్మాత్తుగా నడిపే సందర్భాల్లో ప్రమాదాలకు తావిస్తూ ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ప్రమాదాలు తగ్గడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జాయింట్ కలెక్టర్ అశ్విని తానాజీ, కరీంనగర్ సిపి గౌస్ ఆలం, రూరల్ ఏసిపి విజయ్ కుమార్, కమిషనర్ కీర్తి నాగరాజు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, చొప్పదండి మండల పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్, ఎస్సైలు నరేష్ రెడ్డి, వంశీకృష్ణ, కౌన్సిలర్లు కొట్టే సునీత, చిల్ల అర్చన, కనుమల రాజశేఖర్, వడ్నూరి అనూష, వలుగొత్తుల సురేష్, కొత్త సుమలత, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి, జిట్ట మంగ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



బాల్య వివాహ రహిత మున్సిపాలిటీగా చొప్పదండి

చొప్పదండి,ప్రభాతవార్త:



గత మూడు సంవత్సరాలుగా చొప్పదండి మునిసిపాలిటీ పరిధిలో ఒక్క బాల్య వివాహం కూడా నమోదు కాకపోవడంతో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో చొప్పదండి మునిసిపాలిటీని అధికారికంగా బాల్య వివాహరహిత మునిసిపాలిటీగా ప్రకటించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి పర్యవేక్షణలో మిషన్ వాత్సల్య సిబ్బంది, జిల్లా శిశు సంరక్షణ అధికారి, సోషల్ వర్కర్, ఐసిడిఎస్ గంగాధర ప్రాజెక్టు సిడిపిఓ, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో వివిధ శాఖల భాగస్వామ్యులతో కన్వర్జేన్స్ నిర్వహించి బాల్యవివాహాల నిరోధక చర్యలను సమర్థవంతంగా అమలు చేశారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం, అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ శాఖల సమన్వయం, స్థానిక ప్రజల సహకారం ముఖ్య పాత్ర పోషించాలని కమిషనర్ నాగరాజు తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణ, బాలికల విద్యాభివృద్ధి, బాల్య వివాహాల నిర్వహణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, జిల్లా అర్చన శ్రవణ్ కుమార్, కనుమల రాజశేఖర్, వడ్నూరి అనూష శ్యాంసుందర్, ఒలుగొత్తుల సురేష్, కొత్త సుమలత గంగారెడ్డి, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్ తో పాటు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన లేకనే ఎక్కువ ప్రమాదాలు

కరీంనగర్ సిపి గౌస్ ఆలం

చొప్పదండి,ప్రభాతవార్త:



పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం పలు సందర్భాల్లో అవగాహన కల్పిస్తున్నప్పటికీ వాహన దారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని కరీంనగర్ సిపి గౌస్ ఆలం పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చొప్పదండిలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చొప్పదండిలోని జి ఆర్ ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన ప్రసంగించారు. సాధారణ మరణాల కంటే రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల వల్లే ఎక్కువ మంది చనిపోతున్నారని, దాదాపు ప్రతి సంవత్సరం 7000 నుంచి 8వేల మంది మరణిస్తున్నారని, చాలామంది వైకల్యం బారిన పడుతున్నారని సిపి గౌస్ ఆలం పేర్కొన్నారు. వాహనదారులు క్రాసింగ్ ల వద్ద, ఓవర్ టేకింగ్ ల వద్ద, ర్యాష్ డ్రైవింగ్ చేయడం వల్ల, అజాగ్రత్తగా వాహనాలను నడపడం వల్లనే ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ముఖ్యంగా మైనర్లు కూడా వాహనాలను నడుపుతుండడం వల్లే ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. మైనర్లను వాహనాలను నడపకుండా వారి తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఒక గమ్యాన్ని చేరుకోవడానికి ఎంత వేగంతో వెళ్లిన కేవలం ఐదు పది నిమిషాలు మాత్రమే సమయం పడుతుందని, కానీ ఆ విషయం గమనించక వాహన చోటకులు ర్యాష్ డ్రైవింగ్ చేయడం, అజాగ్రత్తగా వాహనాల నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని సిపి తెలిపారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి, వారి ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరితా శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కమిషనర్ నాగరాజు, రూరల్ ఏసిపి విజయ్ కుమార్, చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, ఎస్సైలు నరేష్ రెడ్డి, వంశీకృష్ణ తో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలనతో ప్రజలకు చేరువగా సంక్షేమం

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం

99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళల భద్రత, రోడ్డు భద్రత, పచ్చదనం పెంపు, జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.

ఇతర రాష్ట్రాలకు తెలంగాణ సంక్షేమ పథకాలు ఆదర్శం

తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ఆదరణ పొందుతున్నాయని, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో చేపట్టిన కులగణన అనంతరం కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియపై దృష్టి సారించిందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, కుల, మత, పార్టీ భేదాలకు అతీతంగా అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బేస్‌మెంట్ లేదా గోడలు నిర్మించు కున్న వారికి కూడా సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. త్వరలో రెండో విడతలో మరిన్ని అర్హులకు ఇండ్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద్ రెడ్డి, ఆర్డీవో కేఎస్‌బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాస్ ,సీఐ శ్రీనివాస్ , మండల ప్రత్యేక అధికారి లక్ష్మీరాజం, ఎమ్మార్వో అబూబాకర్, ఎంపీడీవో శ్రీనివాస్, వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సోయినేని కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వకుళాభరణం శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగ స్వామి యాదవ్, వంగపల్లి మల్లేశం, మల్లారం సర్పంచ్ అర్పిత రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పోశెట్టిపల్లెలో ఆధ్యాత్మిక శోభ.. ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు

ఐక్యతకు ప్రతీకగా నిలిచిన మున్నూరు కాపు సంఘం నిర్వహణ

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలంలోని పోశెట్టిపల్లె గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు రంగురంగుల బోనాలను నెత్తిన మోసుకుంటూ డప్పు చప్పుళ్లు, కోలాటాల నడుమ ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు, యువతులు పాల్గొనడంతో గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. సంఘ సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, ఓడి బియ్యం చల్లి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద అభివృద్ధి చెందాలని, గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు గోపు నర్సయ్య, ఉపాధ్యక్షుడు గోపు ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా పోచమ్మ బోనాల వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో పాల్గొని పండుగను విజయవంతం చేశారని తెలిపారు. గ్రామ సంస్కృతి, సంప్రదా యాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ వేడుకలను మరింత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలో సుభిక్షం నెలకొని ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. పండుగ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించగా, డప్పు కళాకారుల ప్రదర్శనలు, సంప్రదాయ నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి.పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, చిన్నారులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తి భావాలకు ప్రతీకగా పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు గోపు నర్సయ్య, ఉపాధ్యక్షుడు గోపు ప్రవీణ్, గ్రామ సర్పంచ్ మల్లేశం, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ఆడపిల్లల పెళ్లికి 5000 ఆర్థిక సాయం

-సర్పంచ్‌ను అభినందించిన గ్రామస్తులు

చందుర్తి / ప్రభాతవార్త చందుర్తి మండలం బండపల్లి గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు, గ్రామంలో ఆడపిల్లల పెళ్లి జరుగుతే 5016ల ఆర్థిక సహాయం చేస్తానని ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో షాదుల్లా షాహిద ల కూతురు సమీరా వివాహానికి బుధవారం సర్పంచ్ కటకం మల్లేశం 5016ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి వ ల్లపు ఇసాక్ నాయకులు మహమ్మద్ అజీమ్, , అన్వర్, లింగంపల్లి బాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన సర్పంచ్ మల్లేశం ను గ్రామస్తులు అభినందించారు.

జాతీయస్థాయి కర్ర సాము విద్యలో ప్రతిభ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



జాతీయస్థాయి కర్ర సాము సెమినార్, క్యాంపులో అత్యంత ప్రతిభ అవార్డును సన్ రైజ్ తైక్వాండో సెక్రటరీ, కోచ్ ఎం. శ్రీనివాస్ సొంతం చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7, 8, 9, 10 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సింహపురి నగరం (నెల్లూరు) లో కర్రసాము ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కర్రసాము శిక్షణా శిబిరం, సెమినార్‌లో తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి ఎం. శ్రీనివాస్ కర్రసాము విద్య శిబిరంలో పాల్గొని,విశేష ప్రతిభ కనబరిచడం జరిగిందన్నారు. కర్రసాము ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్‌ను కర్రసాము ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ, మాస్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకుమన్నారు.ఈ కార్యక్రమంలో కోచ్‌లు రాజేందర్ మాస్టర్, ,మాస్టర్ రమేష్, దశరథం, అరవింద్ లు ఉన్నారు. ఈ ప్రతిభ కనబరిచిన శ్రీనివాసు ను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి సంతోష్ అభినందించారు.



వేములవాడ వార్త



గ్రామ పంచాయతీ భవనానికి తాళం

-బిల్లు రావాలని కాంట్రాక్టర్ ఆవేదన -బిల్లు చెల్లించడంలో నిర్లక్ష్యం

-జిల్లాలో చర్చనీయంగా మారిన ఘటన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి సంబందించిన డబ్బులు రావా లంటూ కాంట్రాక్టర్ అండెం మల్లా రెడ్డి బుధవారం తాళం వేశారు. ఈ ఘటన జిల్లాలో ఘటన చర్చ నీయంగా మారింది.ఈ సంద ర్భంగా కాంట్రాక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులు పూర్తి చేసి రెండేళ్లు గడుస్తున్నా తనకు రావాల్సిన రూ.1.50 లక్షల బిల్లు ఇప్పటికీ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ భవననిర్మాణానికి వచ్చిన నిధులు పూర్తవ్వగా మెట్లు, లోపల విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు తదితర పనులు చేయాలని వీటికి అదనంగా బిల్లు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో రూ. 1.50 లక్షలు అప్పులు చేసి నిర్మించానన్నారు. అప్పటి సర్పంచ్, వార్డు సభ్యులు అధికారులు బిల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటివరకు డబ్బులు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తెలిపారు. గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం వల్ల తాను నష్టపోయానని వాపోయారు. తనకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని అధికారులను వేడుకున్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల, అధికారుల విసుగు చెంది, గ్రామ పంచాయితికి తాళం వేశామని మల్లారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

పంచాయతీ భవనానికి భూమి పూజ

రూ. 20 లక్షల నిధులతో పనులకు మోక్షం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం జై సేవాలాల్ భూక్యా రెడ్డి తండాలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు సర్పంచ్ బానోత్ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు నూతన గ్రామ పంచాయతీ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గ్రామ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ భవన నిర్మాణం కోసం రూ. 20 లక్షల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం, ఉప సర్పంచ్ రాజు నాయక్, వార్డు సభ్యులు నారాయణ, దేవేందర్, సరిత , జ్యోతి రాజు, శారద, గుడి చైర్మన్ రాజు, నాగరాజు, శ్రీధర్, అజీమ్ పాషా, తండా వాసులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని పూజలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామం లో సకాలంలో వర్షాలు కురవాలని సర్పంచ్ కోలా స్వాతి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి, పంటలు చల్లంగా ఉండేలా చూడాలని ప్రత్యేక పూజలు చేసామన్నారు.తల్లి దయతో అధి కముగా వర్షాలు కురవాలని గ్రామ దేవతలను మొక్కలు చెల్లించమన్నారు. పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించి,గ్రామ ప్రజలు వనభోజనాలకు వెళ్లడం జరిగిందన్నారు.ఇక్కడ కుమ్మరి దిలీప్ కుమార్, కొండం రమేష్,లక్కే సుదర్శన్,కడకుంట్ల శంకర్, కొండం గోవర్ధన్,జింక అశోక్ లు ఉన్నారు.



ప్రజల్లో ఉనికి కోసం శవ రాజకీయాలు చేస్తున్న పుట్ట మధు

పుట్ట మధు వ్యాఖ్యలపై భగ్గు మన్న కాంగ్రెస్ నాయకులు

మంథని ప్రభాతవార్త : మంథని నియోజకవర్గంలో ఉనికి కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తన ఉనికిని కాపాడుకోవడానికి శవ రాజకీయాలు చేస్తున్నాడని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, విద్యుత్ సలహా కమిటీ సభ్యుడు శశి భూషణ్ కాచే, సూరయ్య పల్లె సర్పంచ్ ఆర్ల నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో కాంగ్రెస్ పార్టీ పైన ప్రజల్లో పెరుగుతున్న అభిమానాన్ని తట్టుకోలేక పుట్ట మధు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ప్రభుత్వాన్ని రంగాల్లో ముందు తీసుకెళుతున్న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పట్ల ఇష్ట రీతిలో మాట్లాడడం తన మానసిక స్థితికి నిదర్శనం అన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. రామగిరిలో పూదరి సత్యనారాయణగౌడ్ అరెస్టు వ్యవహారంపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలను నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ఖండిస్తున్నారని అన్నారు. ప్రజాపాలనకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపైనా రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని అన్నారు. చట్టబద్ధంగా పోలీసులు తమ విధులు నిర్వర్తిస్తున్నారని, దానిని రాజకీయ రంగు పులమడం సరికాదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో మంథని నియోజకవర్గంలో జరిగిన అనేక ఘటనల సందర్భంగా పోలీసులపై



విమర్శలు చేయని పుట్ట మధుకర్, ప్రస్తుతం చట్ట ప్రక్రియ కొనసాగుతుండగా పోలీసులను లక్ష్యంగా చేసుకుని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. పూదరి సత్యనారాయణగౌడ్ అరెస్టు విషయంలో అందుబాటులో ఉన్న ఆధారాల మేరకే పోలీసులు చర్యలు చేపట్టారని, ఈ వ్యవహారంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు లేదా ఆయన కుటుంబ సభ్యులకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. చట్టపరమైన ప్రక్రియలో భాగంగానే కేసు నమోదైందని తెలిపారు. మంథని కోర్టులో న్యాయమూర్తి అందుబాటులో లేకపోవడంతో కేసును గోదావరిఖని కోర్టుకు బదిలీ చేసినట్లు తెలిపారు. కేసు పత్రాలు, ఎఫ్ఐఆర్ తదితర అంశాలను సక్రమంగా సమర్పించాలని మాత్రమే న్యాయమూర్తి సూచించారని, కేసును తిరస్కరించినట్లు ప్రచారం చేయడం వాస్తవ విరుద్ధమని పేర్కొన్నారు. . ఈ సమావేశంలో మంథని మున్సిపల్ వైస్ ఛైర్మన్ముస్కుల సహెందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఆకుల కిరణ్,ఆర్ టీ ఏ సభ్యులు మంథని సురేష్, కౌన్సిలర్ నూకల కమల్,ఎరుకల ప్రవీన్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకే మంత్రి దుద్దిళ్లపై అనుచిత వ్యాఖ్యలు

మా సహనాన్ని ఓపికను పరీక్షించవద్దు

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకే మంత్రి శ్రీధర్ బాబు పై బీఆర్ఎస్ నాయకులు పుట్ట మధుకర్ అనుచిత వాక్యాలు చేస్తున్నారని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. రామగిరి మండలం సెంటినరి కాలనీ శ్రీ పాద ఐఎన్టియుసి భవనంలో బుధవారం రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మా నాయకులు శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో శాసనసభ్యుడిగా, తెలంగాణ రాష్ట్ర మంత్రిగా రాష్ట్రానికి సంబంధించిన పనుల నిమిత్తం దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా తెలంగాణ రాష్ట్రానికి ఘనత తెచ్చే విధంగా, పేరు తెచ్చే విధంగా పని చేస్తూ ఉంటే, వారు చేస్తున్న పనిని జీర్ణించుకోలేక పుట్ట మధు నిన్న మాట్లాడిన తీరు యావత్ పెద్దపల్లి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులందరినీ కలచి వేసిందన్నారు. శ్రీధర్ బాబు ను, వారి కుటుంబ సభ్యులను, వారి సోదరుడు శ్రీను బాబు ను కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నావని మరలా నిన్ను కూడా అలానే సంబోధించా వలసి వస్తుందని అన్నారు. ముత్తారం మండలానికి సంబంధించిన కేసు విషయంలో పోలీసులు కావచ్చు, వారి కుటుంబ సభ్యులు కావచ్చు, ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సమగ్ర విచారణ చేసి నిందితులను శిక్షించాలనే ఉద్దేశ్యంతో చట్టం ప్రకారం వారిని అరెస్ట్ చేసి కోర్టుకు తీసుకెళ్తే నీకంత ఉలుకు ఎందుకు అని అన్నారు. న్యాయస్థానం బెయిల్ ఇచ్చింది కదా బెయిల్ ఎందుకు ఇచ్చింది అని ప్రభుత్వం గానీ, మీరు ప్రతిపక్షంలో ఉన్నారని, మేము అధికార పక్షంలో ఉన్నామని చెప్పి మేమెక్కడా దాని గురించి ప్రస్తావించ లేదన్నారు. చట్టం గానీ, న్యాయం గానీ, కోర్టులు గానీ వాటి పని అవి చేసుకుంటూ పోతాయి.ఆ సందర్భానికి సంబంధించిన విషయాన్ని మా నాయకులు శ్రీధర్ బాబు కు అంటగట్టి నువ్వు రాజకీయ లబ్ధి పొందే విధంగా ప్రయత్నం చేస్తున్నావని మంథనిని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న శ్రీధర్ బాబు నియోజకవర్గంలో ఇంతకుముందు వచ్చిన మెజారిటీ కంటే రెండింతల మెజారిటీ వచ్చే పరిస్థితి ఉందనీ దానిని జీర్ణించుకోలేక ఎక్కడ సమయం దొరుకుతుంది? ఎక్కడ శ్రీధర్ బాబు ను తిట్టాలి అని ఆలోచిస్తున్నావని శ్రీధర్ బాబు ను తిట్టుకోవడం ఒక జపంలా మారిపోయిందన్నారు. రాబోయే రోజుల్లో శ్రీధర్ బాబు, శ్రీను బాబు జోలికి గానీ వస్తే ఖబర్దార్ పుట్ట మధు అని హెచ్చరించారు. మా కాంగ్రెస్ నాయకులు కూడా సహనంతో, ఓపికతో ఉన్నారని మా సహనాన్ని ఓపికను పరీక్షించవద్దని హితవు పలికారు. ఈ సమావేశం లో మాజీ జెడ్పిటిసి లు మైదం భారతి వరప్రసాద్, ఎల్లే శశిరేఖ రామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, టౌన్ అధ్యక్షులు సమ్మయ్య, సుందిళ్ల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన చైర్మన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్,ధర్మకర్తల మండలి సభ్యుడు రేకుంట్ల రవి, కాలేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం,రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారిసదానందం,సర్పంచ్ లు చిందం మహేష్ ,వనం రామచందర్రావు, కొండవేన దివ్య సుధాకర్, పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ముస్కుల నరేందర్ రెడ్డి ఇల్లందుల సంజీవ్ తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, కార్యకర్తలు, పాల్గొన్నారు

మతిస్థిమితం కోల్పోయి విచక్షణ లేకుండా మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం

ముత్తారం, ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మతిస్థిమితం కోల్పోయి విచక్షణ లేకుండా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావు, ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ అన్నారు. బుధవారం ముత్తారం మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఐటీ శాఖ మంత్రి, రాష్ట్ర అభివృద్ధి దిక్సూచి శ్రీధర్ బాబును, యువ నాయకులు శ్రీనుబాబును అసభ్య పదజాలంతో పుట్ట మధు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైంది కాదన్నారు. అడవి శ్రీరాంపూర్‌లో వ్యక్తిగతంగా తప్పు చేస్తే కాంగ్రెస్ పార్టీకి, తమ నాయకులకు ఏమిటి సంబంధం అని ప్రశ్నించారు. తమ నాయకులు చేసే అభివృద్ధి చూసి మంథనిలో తన రాజకీయ జీవితం ముగిసిందని మతిస్థిమితం కోల్పోయి పిచ్చిగా వాగుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే మంథని ప్రజలు రాజకీయంగా బొంద పెడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, నాయకులు తాటిపాముల శంకర్, చారి, బుచ్చం రావు, శ్రీనివాస్, కోల విజయ్ గౌడ్, క్రిష్ణ, ప్రభాకర్, ఆకోజు అశోక్, చంద్రమౌళి, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మంథని వార్త



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ముత్తారం మండల విద్యాధికారి ఎన్.హరిప్రసాద్

మచ్చుపేటలో బడిబాట

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ముత్తారం మండల విద్యాధికారి ఎన్.హరిప్రసాద్ అన్నారు. బుధవారం ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పరిధిలో బడి ఈడు పిల్లల నమోదు కోసం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఎన్.హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుత విద్యాసంవత్సరం నుండి మచ్చుపేట పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ విభాగం నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఒక ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఒక ఆయాను నియమించినట్లు చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని కోరారు. నర్సరీ నుండి 5వ తరగతి వరకు విద్యార్థుల నమోదును పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయురాలు సృజన, సీఆర్పీ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంకై ముందడుగుకు

ప్రగతి ప్రణాళిక గ్రామసభలే వేదిక

సర్పంచ్ మెంగని సమత తిరుపతి

హరిపురం గ్రామపంచాయతీలో గ్రామ సభ

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారంకై ముందడుగుకు ప్రగతి ప్రణాళిక గ్రామసభలే వేదిక అని సర్పంచ్ మెంగని సమత తిరుపతి అన్నారు. బుధవారం ముత్తారం మండలం హరిపురం గ్రామపంచాయతీ పరిధిలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభను సర్పంచ్ మెంగని సమత తిరుపతి అధ్యక్షతన నిర్వహించారు. సర్పంచ్ మెంగని సమత తిరుపతి మాట్లాడుతూ, గ్రామసభల ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని పేర్కొన్నారు. వివిధ డిపార్ట్‌మెంట్ల అధికారులు గ్రామస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపల్లి ఏఈ హరికృష్ణ, గ్రిడ్ ఏఈ శ్రేయా, ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వప్న, మెడికల్ హెల్త్ పీహెచ్ఎన్ గ్రేస్ మనీ, ఏడబ్ల్యూహెచ్ అనుష, జీపీఓ భాస్కర్, అగ్రికల్చర్ ఏఈవో శేషదర్, లైన్ మెన్ ఆమీర్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ దేవేందర్, శ్వేత, ఏఈవో వంశీ, ఉప సర్పంచ్ కూస తిరుపతితో పాటు వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి, అడ్డూరి మోహన్, బండారి రవీందర్, యార సునిత రాజిరెడ్డి, గ్రామ ప్రజలు, పలు శాఖల అధికారులున్నారు.

ఆరుతడి పంటలపై రైతులు దృష్టి సారించాలి

-ఏవో కరుణ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఎల్‌నీనో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని, రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని మండల వ్యవసాయ అధికారి కరుణ సూచించారు.గొల్లపల్లి మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ నల్ల నీరజ-సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన గ్రామసభకు ఆమె హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈసారి వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. ఒకవేళ వరి సాగు చేయాలనుకుంటే సన్న రకాల విత్తనాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు.గ్రామసభలో గ్రామస్థులు గృహజ్యోతి పథకం కింద విద్యుత్ సమస్యలను ప్రస్తావించగా,విద్యుత్ ఏ ఇ రాకేష్ వాటిపై వివరాలు తెలియజేశారు. రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి తెలిపారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, బ్లీచింగ్ చల్లింపు కార్యక్రమాలను ప్రత్యేకంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా జలందర్ జన్మదిన వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కోమల్ల జలందర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.అనంతరం పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. జలందర్ సమాజ సేవలో ముందుండి పనిచేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని సంఘ సభ్యులు కొనియాడారు. ముదిరాజ్ సంఘం సభ్యులు, యువకులు పాల్గొని కోమల్ల జలందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

అప్పగించిన బాధ్యతలను పోలీసు అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

సబ్ ఇన్స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన సలీమ్, కొమురన్నలకు అభినందనలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీసు శాఖలో అప్పగించిన బాధ్యతలను అధికారులు సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. బుధవారం సాయుధ బలగాల హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల సాయుధ బలగాల సబ్ ఇన్స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన సలీమ్, కొమురన్నలు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అంబర్ కిశోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై పదోన్నతి నక్షత్ర చిహ్నాలను పోలీస్ కమిషనర్ స్వయంగా అలంకరించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగంలో పదోన్నతి అనేది మరింత బాధ్యతతో కూడుకున్న అవకాశమని పేర్కొన్నారు. విధుల్లో ఎల్లప్పుడూ నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని అధికారులకు హితవు పలికారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు ఉన్నతాధికారుల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా విధులను నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. పదోన్నతి పొందిన అధికారులు తమ కొత్త బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీసు శాఖకు సమాజంలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొని పదోన్నతి పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.



పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా అరెల్లి మల్లేష్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ వ్యవస్థాపకులు, పెద్దపల్లి జిల్లా ప్రెస్ క్లబ్ కోశాధికారి, వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అరెల్లి మల్లేష్ జన్మదిన వేడుకలు ప్రెస్ క్లబ్‌తో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రెస్ క్లబ్ సభ్యులు, తోటి పాత్రికేయులు, పలువురు ప్రముఖులు పాల్గొని మల్లేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. పాత్రికేయ రంగంలో మల్లేష్ చేస్తున్న కృషిని, ఆయన నిబద్ధతను తోటి జర్నలిస్టులు ఈ సందర్భంగా కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గుడ్ల శ్రీనివాస్, బెజ్జంకి నరేష్, అంకరి ప్రకాష్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కాల్వ రమేష్, లైసెట్టి రాజు, ఇజ్జగిరి వెంకటేష్, అణగట్ల ప్రసాద్, తోట సతీష్ , శ్రీనివాస్ , షాబీర్ పాషా , షకీల్ , జల్దీ శంకర్, ఓమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి మరో అడుగు

ఎఫ్‌సీడీఏ నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం

పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా భారత్ ఫ్యూచర్ సిటీలో నూతనంగా నిర్మించిన ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) భవనాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి నూతన భవనాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు.ఫ్యూచర్ సిటీని దేశంలోనే అత్యాధునిక నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధమైన నగర నిర్మాణానికి ఎఫ్‌సీడీఏ కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, రాష్ట్ర అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు కీలక మైలురాయిగా నిలవనుందని అభిప్రాయపడ్డారు.



ధర్మపురి వార్త

ఆదర్శంగా నిలిచిన గ్రామ సర్పంచ్

-ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన సర్పంచ్



బుగ్గారం ప్రభాతవార్త బుగ్గారం మండలం లోని బీరుసాని గ్రామానికి చెందిన సర్పంచ్ కారుకూరి శరణ్య చంద్రశేఖర్ తమ ఇద్దరు పిల్లలను స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. వార్డు సభ్యులు బర్రె లత వెంకటేష్, గూడ నగేష్ కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడిలో చేర్పించి బడిని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సర్కారు బడిని బతికించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, వార్డు సభ్యులు, లలిత అంజయ్య, జ్యోతి సుధాకర్, సంధ్యారాణి మధు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోసనపల్లిలో నీటి సమస్యకు పరిష్కారం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని రంగధామునిపల్లి గ్రామ పరిధిలోని కోసనపల్లిలో తాగునీటి లభ్యత లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక సర్పంచ్ జెల్ల అఖిల సమస్యను మంత్రి అడ్డూరి లక్ష్మ ణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.సమస్య తీవ్రతను గుర్తించిన మంత్రి లక్ష్మ ణ్ కుమార్ వెంటనే స్పందించి అవసరమైన నిధులను మంజూరు చేయడంతో కోసనపల్లిలో బోర్‌వెల్ ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రి లక్ష్మ ణ్ కుమార్ ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. తక్షణ స్పందనతో నీటి సమస్యను పరిష్కరించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ జెల్ల అఖిల సేవలను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్ యాదవ్,ఉప సర్పంచ్ ఎలగందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు కాంచెట్టి తిరుపతి, కొండ లక్ష్మీ గంగయ్య, కాసారపు సతీష్, నలవాల లక్ష్మి పోచమల్లు, నల్వాల తిరుపతి భాగ్య, వేములవాడ లాస్య శ్రీనివాస్, నాయకులు ఎనగందుల కమలాకర్, గ్రామస్తులు హరిష్, స్వామి, రవీందర్, బుచ్చయ్య, రాజయ్య, వెంకయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్, జీపీ సిబ్బంది మల్లేశం, రమేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం అధ్యక్షుడిగా జక్కుల రవి యాదవ్



కొడిమ్యాల, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కొడిమ్యాల గ్రామ యాదవ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో జక్కుల రవి యాదవ్ అధ్యక్షుడిగా ఎన్నిక కాగా, బైరి లింగయ్య ఉపాధ్యక్షుడిగా, పోతార్ల మల్లేశం కోశాధికారిగా (క్యాషియర్), జంగ సుధాకర్ రైటర్‌గా ఎన్నికై బాధ్యతలు చేపట్టారు. అదే విధంగా సబ్బనవేని నరేష్ తో పాటు పలువురు సభ్యులను కార్యవర్గంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జక్కుల రవి యాదవ్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి, యాదవుల ఐక్యతకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని యాదవ కుల పెద్దలు, యువకులు, సభ్యులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు అందజేశారు.

ధాన్యం సేకరణలో రాష్ట్రంలోనే ముందంజ

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ధాన్యం సేకరణ లో రాష్ట్రంలోనే ముందంజలో ఉన్నామని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రికార్డు స్థాయిలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లు చేపడుతోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూరబీ 202526 సీజన్‌లో జిల్లాలో 5.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 5.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వచ్చిందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 436 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 5.08 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.ధాన్యం కొనుగోళ్ల ప్రారంభమైనప్పటి నుంచి ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ధాన్యంలో కోతలు జరుగుతున్నాయని, కొనుగోళ్లు సక్రమంగా లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. ఈ ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నారు.మిల్లర్ల వద్ద స్థల సమస్యలు ఎదురైన నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు జిల్లాను సందర్శించారని, మిల్లర్లు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి మూడు రోజులకు ఒకసారి క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించామని చెప్పారు. మొత్తం 81,954 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి, రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో ఇప్పటికే రూ.1,075 కోట్లు విడుదల చేశామని, దాదాపు 90 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని తెలిపారు. రైతుల ఖాతాల్లో 48 నుంచి 72 గంటల్లోనే నగదు జమ అవుతోందని పేర్కొన్నారు.హమాలీల కొరత, గన్నీ బ్యాగుల కొరత వంటి అనేక ఇబ్బందులు ఎదురైనప్పటికీ జిల్లాలో రికార్డు స్థాయిలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల వరి, 47 వేల టన్నుల మొక్కజొన్న కొనుగోళ్లు నిర్వహించగలిగామని మంత్రి వెల్లడించారు.మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ధాన్యంలో 10 కిలోల కోత విధించారని చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని మంత్రి పేర్కొన్నారు. ఆయనకు సంబంధించిన ట్రక్ షీట్‌ను మీడియా ముందు ఉంచుతున్నామని, మొత్తం 190 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి పూర్తి చెల్లింపులు కూడా చేసినట్లు స్పష్టం చేశారు.దేశంలో ఇంత పెద్ద ఎత్తున రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం మరొకటి లేదని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోళ్లతో పాటు ఇతర పంటల కొనుగోళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సూచనలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ..జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో వరి, మొక్కజొన్న దిగుబడులు మార్కెట్‌కు వచ్చాయని తెలిపారు. జిల్లాలో సుమారు ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.1,100 కోట్లకు పైగా జమ చేసినట్లు చెప్పారు.ఈ సీజన్‌లో సుమారు 47 వేల టన్నుల మొక్కజొన్నను కూడా కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటించగా, తెలంగాణ ప్రభుత్వం రైతుల వద్ద నుంచి అన్ని పంటలను కొనుగోలు చేస్తోందన్నారు.ఆంధ్రప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో మొక్కజొన్న కొనుగోళ్లు జరగలేదని, తెలంగాణలో మాత్రం ముఖ్యమంత్రి, మంత్రులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో భారీ స్థాయిలో కొనుగోళ్లు నిర్వహించామని పేర్కొన్నారు. రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం పట్ల రైతులు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు, సమావేశంలో పాల్గొన్నారు.

77 కోట్ల రూపాయల నిధులతో పెద్దపల్లి పట్టణ సుందరీకరణ

-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు

చింతకుంట విజయరమణరావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



దాదాపు 77 కోట్ల పైచిలుకు నిధులతో పెద్దపల్లి పట్టణాన్ని కోట్ల రూపాయలు వెచ్చించి సుందరంగా తీర్చిదిద్దుతున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ తెలిపారు. బుధవారం పెద్దపల్లి మున్సిపల్ ఆఫీసులో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లతో కలిసి పారిశుద్ధం, తాగునీరు, వీధి దీపాలు, సీజనల్ వ్యాధులు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఇతర అంశాలపై మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, పట్టణ ప్రగతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ మాట్లాడుతూ, మున్సిపల్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పారిశుద్ధంపై దృష్టి సారించాలని, పట్టణ కౌన్సిలర్లు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. పెద్దపల్లి పట్టణంలో బీటీ రోడ్డు, సిమెంట్ సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్లు, మంచి నీటి ట్యాంకుల నిర్మాణాలు, 7 కోట్ల రూపాయలతో నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్, అమృత్ 2.0 పథకం, మరుగుదొడ్లు మరియు అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. రానున్న కొద్ది రోజుల్లో పట్టణంలో వార్డు వార్డున క్షేతస్థాయిలో పర్యటిస్తానని తెలిపారు. ప్రతి వార్డులో పారిశుద్ధం మరింత మెరుగుపరిచేలా కమిషనర్, చైర్మన్ చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు ఎన్ని చేపట్టినా వాటిని పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యం చేసే దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోన్న తెలంగాణ

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ, ప్రభాతవార్త:కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోన్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని 11, 24 వార్డుల్లో గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక వార్డు సభ, వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో ప్రత్యేక గ్రామ సభలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ, వార్డు సభలో వర్షాకాల ముందస్తు చర్యలు, జల సంరక్షణ, వన మహోత్సవం, సురక్షిత తాగునీరు, వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళా సంరక్షణ, వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, జల సంరక్షణ, మహిళల రక్షణ, భరోసా కేంద్రం తదితర అంశాలపై గ్రామాల ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి, అవగాహన కల్పించారు. అనంతరం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల తమిళ నాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్ తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన 200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంపై, కేరళ ముఖ్యమంత్రి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంపై మొదటి సంతకం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, ఆర్టీఓ కె ఎస్ బి కుమారి, కమిషనర్ లోకేష్, డీఎస్పీ శ్రీనివాస్, మండల ప్రత్యేక ఆఫీసర్ లక్ష్మీరాజం, మల్లారం సర్పంచ్ అర్పిత రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

-ఊరురా కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో

కేక్ కటింగ్, సంబరాలు

మానకొండూర్-ప్రభాతవార్త:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ)ఎస్సీ సెల్ చైర్మన్, రాష్ట్ర డాక్టర్స్ సెల్ సలహాదారు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం మానకొండూర్ మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మానకొండూర్ మండలంలో కొండపలకల, గంగిపల్లి,వన్నారం, గట్టుదుద్దెనపల్లి,చెంజర్ల, నిజాయితీ గూడెం, పెద్దూరుపల్లి,ఖాదరగూడెం ,వన్నారం, రంగపేట, కెల్లేడు, మద్దికుంట, వేగురుపల్లి, ఊటూరు, పచ్చునూరు,వెల్ది, సదాశివపల్లి, రంగపేట, జగ్గయ్యపల్లి, ప్రతి పల్లెలో గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, నల్ల గోవిందరెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, గసిగంటి సంపత్, సర్పంచు లు బుర్ర శ్రీధర్ గౌడ్, పాకాల వందన రెడ్డి, కొత్త రామ్ రెడ్డి, నాయకులు దూలం దేవేంద్ర, మందల బక్కారెడ్డి, కోండ్ర సురేష్, వరాలచారి, జేడి శ్యామ్, రేవల్లి రాజలింగం, బుర్ర శ్రీకాంత్,కనకం కుమార్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తూకంలో భారీ కోత

ధాన్యం విక్రయాలలో రైతులు అనేక ఇబ్బందులు

మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:ధాన్యం కొనుగోళ్లలో తూకం ఎక్కువగా వేసి రైతులను తీవ్రంగా నష్టపరిచారని బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి,పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై,స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్పర్సన్ దావా వసంత సురేష్,మున్సిపల్ వైస్ చైర్పర్సన్ మున్నా,పట్టణ అధ్యక్షుడు ఆయిల్నేని వెంకటేశ్వర్ రావుతో కలిసి విలుగల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.ధర్మపురి నియోజకవర్గంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ సమావేశంలో చర్చించిన రైతాంగ సమస్యలు,ఇసుక అక్రమ రవాణా అంశాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.తాను కండువా మార్చడం వల్లే అవినీతి కనిపిస్తోందా అన్న మంత్రి లక్ష్మణ్ కుమార్ వ్యాఖ్యలను జీవన్ రెడ్డి తిప్పికొట్టారు.తాను ఎల్లప్పుడూ వాస్తవాలే మాట్లాడుతానని,మంత్రి పదవి చేపట్టగానే లక్ష్మణ్ కుమార్ రైతుల సమస్యలను,క్షేత్రస్థాయి దోపిడీని విస్మరించడం శోచనీయమన్నారు. ధర్మపురి తహసిల్దార్ సీజ్ చేసిన సుమారు 30 లక్షల రూపాయల విలువైన 3 వేల ఇసుక దంపులు ఏమయ్యాయో మంత్రి సమాధానం చెప్పాలని,అసలు ఇసుక రవాణాకు సంబంధించిన ట్రక్ షీట్లు ఎక్కడి నుండి వస్తున్నాయో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఆధారాలు చూపిస్తే రాజీనామా చేస్తానన్న మంత్రి సవాల్‌పై స్పందిస్తూ,తాము మంత్రి రాజీనామాను కోరుకోవడం లేదని,మరో రెండేళ్ల పాటు ప్రజాపక్షాన ఉండి పోరాటం చేస్తామని,ఇప్పటికైనా నిష్పక్షపాతంగా రైతుల కొరకు పాలన సాగిస్తే చాలని హితవు పలికారు. కౌన్సిలర్ దేవేందర్ నాయక్,శివకేసరి బాబు, మహిపాల్ రెడ్డి,కల్లేపల్లి దుర్గయ్య,పుప్పాల అశోక్,రాధా కిషన్ రావు,నేహాల్,మాజీ ఎంపీపీ పి మాస్తరి రమేష్,సర్పంచ్ శీలం సురేందర్,పల్లె లక్ష్మీ రవి,పొనిశెట్టి మహేష్,సుమన్ రావు, అల్లాల ఆనంద్ రావు,గుండా మధు,హరి తదితర బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతే

పరిశ్రమల ప్రతినిధులకు అవగాహన సదస్సు



గోదావరిఖని, ప్రభాత వార్త: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దపల్లి జిల్లా పరిశ్రమల్లో పర్యావరణ పరిరక్షణ చర్యలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో బుధవారం సింగరేణి ఆర్జీ1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పారిశ్రామిక కేంద్రం (డీఐసీ-డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్), తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఐసీ పెద్దపల్లి జనరల్ మేనేజర్ కీర్తికాంత్, కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ సైంటిస్ట్ ఈ. కనకజ్యోతి, ఆర్జీ1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్‌కుమార్ మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణను పరిశ్రమలు అదనపు భారంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. ఘన వ్యర్థాల సురక్షిత నిర్వహణ, శాస్త్రీయ పద్ధతుల్లో వ్యర్థాల పారవేత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రకృతి వనరులను పరిరక్షి స్తూ పారిశ్రామిక అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి పరిశ్రమ తనవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ హిత విధానాల అమలుతో పాటు కాలుష్య నియంత్రణ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ అధికారి వేణు, ఆర్జీ3 ఏరియా అధికారులు, ఎన్‌టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, అల్ట్రాటెక్ సంస్థల ప్రతినిధులు, రామగుండం, పెద్దపల్లి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ ఈసంపల్లి అంజులు జన్మదిన వేడుకలు



గోదావరిఖని, ప్రభాత వార్త: రామగుండం స్థానిక కార్పొరేటర్ ఈసంపల్లి అంజులు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో వి ఫర్ క్రిస్ట్ సంస్థ నిర్వాహకుడు జడ్డిగ దేవవర కుమార్ పాల్గొని కార్పొరేటర్ అంజులుకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ధరలు నియంత్రించకుంటే కేంద్ర ప్రభుత్వంపై ఆందోళనలను ఉధృతం చేస్తాం

సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఇప్పటికైనా అధిక ధరలను నియంత్రించకపోతే రాబోయే కాలంలో కేంద్ర మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా మరింత ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హెచ్చరించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు సీపీఐ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ, బియ్యం, పప్పులు, నూనెలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, చివరకు కూరగాయల ధరలు కూడా సామాన్య మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్ ను అతలాకుతలం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధరల పెరుగుదలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. దేశంలో ఆదాయాలు పెరగడం లేదు కానీ ఖర్చులు మాత్రం రెట్టింపు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోశిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, కే కనకరాజు, తాళ్లపల్లి మల్లయ్య, కన్నం లక్ష్మీ ్మనారాయణ, మడికొండ ఓదెమ్మ, తాళ్లపల్లి లక్ష ్మణ్, పూసల రమేష్, అసల రమా, కందుకూరి రాజారత్నం, శంకర్, కల్లేపల్లి నవీన్ కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ టాపర్లచే వారి తల్లిదండ్రులకు ఘన సన్మానం





పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పదవ తరగతి టాపర్ల ప్రతిభను కొనియాడుతూ బీజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ´అమ్మా నాన్నకు ప్రేమతో" పురస్కారాల ప్రదానోత్సవం అశేష జనవాహిని మధ్య కంటిపాపలాంటి జ్ఞాపకంగా నిలిచిపోయింది. ముఖంపై చిరునవ్వు, గుండెల్లో కాస్త భావోద్వేగం దాచుకుని మైక్ అందుకున్న సంధ్యారాణి.. తన ప్రాణసమానులైన ప్రజలకు, ఆడపడుచులకు, రేపటి భవిష్యత్తును మోసుకొచ్చిన విద్యార్థులకు హృదయపూర్వక వందనాలు అర్పిస్తూ, ´మనం ఏ స్థాయికి ఎదిగినా నడిపించే శక్తులు జన్మనిచ్చిన అమ్మ, నూరేళ్ల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే నాన్న మాత్రమేనని, నేటి పిల్లల విజయం వెనుక ఆ తల్లి కన్నీళ్లు, తండ్రి కష్టాలు దాగున్నాయని" సెంటిమెంట్‌ను పండించారు. ఈ అద్భుతమైన వేదికకు సరికొత్త ఐకానిక్ హుందాతనాన్ని తెచ్చిన ముఖ్య అతిథి, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ప్రయాణం పిల్లలకు ఒక రోల్ మోడల్ అని, ఢిల్లీ స్థాయిలో సమాజ వెనుకబడిన వర్గాల గొంతుకగా నిలుస్తూ మన ప్రాంత పిల్లలను దీవించడానికి రావడం తమ అదృష్టమని ఆమె కొనియాడారు. కేవలం ఎన్నికల కోసమో, పదవుల కోసమో కాకుండా.. ఈ మట్టితో, ఇక్కడి ప్రజలతో గత 20 సంవత్సరాలుగా ఒక కూతురిగా, అక్కగా, చెల్లెలిగా సాగుతున్న తన పేగు బంధాన్ని గుర్తుచేసుకుంటూ సంధ్యారాణి కాస్త ఎమోషనల్ అయ్యారు. ఆనాడు కరోనా మహమ్మారితో ప్రపంచం వణికిపోతూ, కన్నవారిని ముట్టుకోవడానికి కూడా జనం భయపడిన చీకటి రోజుల్లో, ప్రాణాలకు తెగించి తాను చేసిన సేవలు పబ్లిసిటీ కోసం కాదని.. ఒక మహిళగా, తల్లిగా తన బాధ్యతగా భావించి చేశానని, ఆ క్లిష్టసమయంలో తన భర్త ´కందుల పోషం" అందించిన తోడ్పాటు వల్లే ఆయన తనకు దేవుడిగా నిలిచారని కళ్లల్లో తడితో వివరించారు. ఆ అచంచలమైన నమ్మకమే నేడు తనను బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మీ ముందు నిలిపిందని, పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ.. ఈ 20 ఏళ్లలో తాను సంపాదించుకున్న అతిపెద్ద ఆస్తి ప్రజల ప్రేమేనని స్పష్టం చేశారు. టెన్త్ క్లాస్ అనేది జీవితంలో ఒక మైల్‌స్టోన్ మాత్రమేనని, రేపు పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు లేదా దేశాన్ని నడిపించే లీడర్లుగా ఏ లగ్జరీ కార్లలో తిరిగినా.. చేతులు అరిగేలా పనిచేసిన అమ్మానాన్నలను గుండెల్లో పెట్టుకోవడమే అసలైన గిఫ్ట్ అని మోడర్న్ యూత్‌కు హితవు పలికారు. పిల్లలకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇవ్వాలని తల్లిదండ్రులను కోరుతూ, ఈ రోజు తామిచ్చే జ్ఞాపికలు కేవలం షీల్డ్‌లు కావు.. మీ భవిష్యత్తుకు గ్రీన్ సిగ్నల్స్ అని, పెద్దల ఆశీస్సులతో ఈ కందుల సంధ్యారాణి సామాజిక సేవ ఇలాగే కొనసాగుతుందని ప్రకటిస్తూ.. ´జై హింద్.. భారత్ మాతా కీ జై" అంటూ కార్యక్రమంను ఉర్రూతలూగించారు.. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎం కస్సక్షన్స్ అధినేత మాచిడి మహేందర్ , గాండ్ల రాములు, సూర్యదేవర జ్యోతి, బి ఎం ఎస్ నాయకులు సాగర్ రాజు సత్యనారాయణ రెడ్డి పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు దుండె మల్లేష్, పోతరాజుల అంజయ్య మరియు బిజెపి సీనియర్ నాయకులు ముసుకుల భాస్కర్ రెడ్డి, తడగొండ నరసయ్య మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ ,గుండబోయిన భూమయ్య,బోడకుంట సుభాష్ ,మెరుగు నరేష్ గౌడ్,ఆకుల శశి మరియు నాయకులు కోడూరి రమేష్ ,జక్కన బాలు, జక్కుల పద్మ, కండె సాగర్, బూడిద హర్ష ,బియ్యాల మహేందర్, మీస వికాస్ ,సిలారపు కళ్యాణ్, పరకాల మురళి గౌడ్, అందే రాజ్ కుమార్ చారి,మూకిరి రాజు, ఎల్తూరి సరిత రాజయ్య, జక్కుల ప్రవీణ్, అనుమాండ్ల వెంకటేష్, గోపు రామన్న, కొలిపాక శంకరయ్య ,గోపతి ఐలేష్ దితరులు పాల్గొన్నారు..

పారిశుధ్యం పై ప్రజలు జాగ్రత్త వహించాలి

ఎంపీడీవో అనిల్ రెడ్డి

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలం మడక గ్రామ పంచాయతి ఆవరణలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు సందర్భంగా ఎంపీడీవో అనిల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రాణానికలో భాగంగా మడకలో గ్రామసభ నిర్వహిస్తున్నామని అన్నారు అలాగే గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై, పారిశుద్ధ కార్యక్రమాల్లో భాగంగా ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంలో తప్పక పాటించాలని పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు పర్యావరణం పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి మొక్కలు నాటాలని రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్త పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవాల ప్రసాద్, మిషన్ భగీరథ ఏఈ వార్డు సభ్యులు, ఏఈఓ, విపిఓ, హెల్త్ సూపర్వైజర్, గ్రామ స్థాయి ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు

ఎరువుల విత్తనాల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ

ఓదెల,ప్రభాతవార్త:ఓదెల మండలం లోని వివిధ ఎరువుల విత్తనాల దుకాణాల్లో మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ ఆకస్మిక తనిఖీలు చేశారు ఈ సందర్భంగా విత్తన ఎరువుల డీలర్స్ రైతులకు అందుబాటులో అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అధిక ధరలకు అమ్మినట్లు ఐతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీలర్స్ రికార్డ్స్, స్టాక్ అలాగే ధరల పట్టిక సరిగా నిర్వహించాలి సూచించారు ఈ సందర్భంగా ప్రత్తి విత్తన నమూనాలు తీసి నాణ్యత ప్రమాణ పరీక్ష కొరకు విత్తన టెస్టింగ్ లాబొరేటరీస్ కి పంపించారు.

బాధ్యతలు చేపట్టిన ఎస్సై సనత్ కుమార్

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా సనత్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు ఇటీవల ఎస్ఐగా విధులు నిర్వహించిన దీకొండ రమేష్ రామగుండం కమిషనరేటుకు బదిలీ కాగా జూలపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సనత్ కుమార్ పోత్కపల్లి కి బదిలీ అయ్యారు పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టిన ఎస్సై సిహెచ్.సనత్ కుమార్ మాట్లాడుతూ మండల ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఎలాంటి భయాందోళనకు గురికాకుండా నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు నేరాలు అనుమానాస్పద ఘటనకు సంబంధించిన సమాచారాన్ని వెంటనే అందించాలని సూచించారు మండల ప్రజల సహకారంతో మండలంలోశాంతిభద్రతలను పరిరక్షిస్తామని అన్నారు.

వేధింపులకు గురిచేస్తే భయపడకుండా షీ టీమ్‌ను సంప్రదించాలి

షీ టీమ్ మెంబర్ స్నేహలత



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: వేధింపులకు గురిచేస్తే భయపడకుండా షీ టీమ్‌ను సంప్రదించాలని షీ టీమ్ మెంబర్ స్నేహలత అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలం కనగర్తి, పాలితం గ్రామ పరిధిలో జరిగిన గ్రామసభల సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో షీ టీమ్ ప్రతినిధులు పాల్గొన్నారు. రామగుండం సీపీ ఆదేశాల ప్రకారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో షీ టీమ్ మెంబర్ స్నేహలత మాట్లాడుతూ, మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలలో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తుందని, ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. మహిళలు, విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటే భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు, వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. చైల్డ్ సేఫ్టీ మరియు యాంటీ డ్రగ్స్ అంశాలపై కూడా ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రజలు అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ ఉచ్చులో పడకూడదని హితవు పలికారు. ఒకవేళ ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే ఆలస్యం చేయకుండా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళల రక్షణ కోసం 100 లేదా 112 నంబర్ లకు డయల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు సురేష్, మోనిక, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

తాసిల్దార్ పర్నాంది సుమన్

రామగిరి ప్రభాతవార్త



గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రామగిరి మండల తహసీల్దార్ పర్నంది సుమన్, రామగిరి ఎస్ఐ టి.శ్రీనివాస్,ఎంపీఓ మూల సమ్మిరెడ్డి, ఏవో చిందం శ్రీకాంత్ అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలంలోని రత్నాపూర్, రాజాపూర్ సుందిళ్ల, పెద్దంపేట గ్రామ పంచాయతీ కార్యాలయాలలో బుధవారం గ్రామ సర్పంచ్ లు పల్లె. ప్రతిమ పీవీరావు, పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ముస్కుల నరేందర్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, వన మహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్), వరదల నిర్వహణ మరియు భద్రత వంటి ఏడు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. సంబంధిత శాఖల అధికారులు ఆయా అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మానస, ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, కలవేన శ్రీకాంత్ జనగామ సదానందం, ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ దాసరి రాజ్ కుమార్, ఎన్పీడీసీఎల్ ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ సాన మధు, ఏఈఓలు గుడికందుల అరవింద్, నవీన్ ,మోనిక, ఏంఎల్ హెచ్ పి కర్రావుల నవ్య, విద్యుత్ ఎస్ఈ కుమ్మరికుంట సతీష్, మిషన్ భగీరథ ఏ.ఈ అర్షనపల్లి సాయినిత్య, సెక్రటరీలు గంగుల సంతోష్, దాసరపు కిరణ్ ,రమేష్, ఏఎన్ఏం మన్నాల రాణి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సుందరం ఫౌండేషన్ చేయూత

రామగిరి ప్రభాతవార్త:



బాధిత నిరుపేద కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ చేయూతనందించారు. కమాన్పూర్ మండలం సిద్దిపల్లె గ్రామపంచాయితీ పరిధిలోని పేద కుటుంబానికి చెందిన బూర్ల లింగయ్య, అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న సుందరం పౌండేషన్ ఫౌండర్ మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి పటేల్ తన ఫౌండేషన్ సభ్యులను పంపి వారి కుటుంబ సభ్యులని బుధవారం పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు, 25 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో బంగారు మహేష్, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, స్వామి తో పాటు ఫౌండేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ పథకాల అమలుపై రాష్ట్ర అధికారి సమావేశం

మహబూబాబాద్ రూరల్,జూన్10,ప్రభాతవార్త:

వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల అమలు తీరుపై బుధవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్, క్రాప్ డైవర్సిఫికేషన్, పిఎం కిసాన్ అమలు, హైడెన్సిటి పత్తిసాగు, యూరియా నిల్వలు, సరఫరా విధానం, సబ్సిడి విత్తనాల సరఫరా విధానంపై జిల్లా వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. స్థానిక రైతువేధికలో జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, ఏడిఏలు పాల్గొన్నారు.

వాహనాల వేలం ద్వారా రూ.7.24 లక్షలు

గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త

నల్లబెల్లం, గుడుంబా అక్రమ రవాణా కేసుల్లో సీజ్ చేసి ఎక్సైజ్ కార్యాలయానికి తరలించి ఉంచిన వాహనాలకు బుధవారం ఎక్సైజ్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. ముందుగా ప్రకటించిన విధంగా నిర్వహించిన వేలంలో వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన 110 మంది పాల్గొన్నారని, వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.7.24 లక్షల ఆదాయం సమకూరిందని ఎక్సైజ్ సిఐ ఎన్ భిక్షపతి తెలిపారు.

గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని సర్పంచ్ షేక్ యాస్మిన్ కోరారు.బుధవారం మండలంలోని బావుసాయిపేట గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారులు సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా వరి ధాన్యం కొలుగోలు కేంద్రం, ప్రధాన రహదారి వెంట మురికి కాలువ నిర్మాణం పనులకు వెంటనే నిధులు మంజూరు అయ్యేలా అధికారులు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ సభలో తహసిల్దార్ వరలక్షి ,ఎంపీ ఓ ఆరిఫ్, ఉపసర్పంచ్ నవీన్, కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్ పాషా,వార్డు సభ్యులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

పేదలకు సీఎం సహాయనిది వరం

కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సత్యం

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మానుక సత్యం అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో గౌరు రాజయ్యకు రూ.50 వేల చెక్కు,మానుక కృష్ణవేణి రూ.17 వేల 500 లు, చెక్కు,చేకూట దయామనికు రూ.17వేల 500 లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి లు చేపూరి గంగాధర్, గొట్టే రుక్మిణి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాశెట్టి నాగరాజు, అజీమ్ పాషా,నాయకులు పెంతల శ్రీనివాస్,దర్ర రవి,సదానందం, అవధూత శ్రీధర్, మల్యాల మనోజ్, కర్ల రాజేశంలు ఉన్నారు.

ఓటుహక్కు పరిరక్షణలో బిఎల్ఏల పాత్ర కీలకం

-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్

మరిపెడ,జూన్10,ప్రభాతవార్త:

ఓటుహక్కు పరిరక్షణలో బిఎల్ఏల పాత్ర కీలకమని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక భార్గవ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పేరుతో అసలైన ఓటర్ల పేర్లను తొలగించి డమ్మి ఓట్లను నమోదు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, భారత పౌరులను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీన పరిచే చర్యలు జరుగుతున్నాయని విమరశ్నించారు. కేంద్రప్రభుత్వం దేశ సంపదను కొందరు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా మార్చే విధానాలను అనుసరిస్తుందని పెర్కొన్నారు. బూత్ లెవల్ ఎజెంట్లు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ఓటర్ల పేర్లను ఎట్టి పరిస్థితుల్లో ఓటరు జాబితా నుండి తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీపీసీసీ కోఆర్డినేటర్లు పులి అనిల్ కుమార్, ఎం.డి అవిజ్ఖాన్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్‌లెవల్ ఎజెంట్లు పాల్గొన్నారు.

జాబ్ కార్డులను పునరుద్ధరించాలి

గార్ల,జూన్10,ప్రభాతవార్త:

తమ జాబ్‌కార్డులను కొంతమంది ఉద్దేశ్యపూర్వకంగా తొలగించారని తక్షణమే వాటిని పునరుద్ధరించాలని బాధితులు యాకుబి, అజిత్, ఆఫిజ్, అమీనా, సంపత్ కుమార్, రాజ్‌కుమార్‌లు కోరారు. బుధవారం సంబందిత వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేసినట్లు వారు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గార్ల మండలం మద్దివంచ గ్రామానికి చెందిన మాకు ఎలాంటి సమాచారం లేకుండా ఈజిఎస్ ఎపివో తమ కార్డులను అకారణంగా రద్దు చేసి తమకు తెలియపరుచకుండా రెండు నెలల వరకు గోప్యంగా ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్ట్స్‌కళాశాలలో పీజీపరీక్షల నిర్వహణను పరిశీలించిన కేయూ వీసీ !

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 10 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న పీజీ చివరి సెమిస్టర్ పరీక్షల నిర్వహణ తీరును బుధవారం విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్ణాటి ప్రతాపరెడ్డి పరిశీలించారు. హన్మకొండ నుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాన్ని సందర్శించిన ఆయన పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షాహాళ్లు, ప్రశ్నపత్రాల పంపిణీ విధానం, ఇన్విజిలేషన్ నిర్వహణ, పరీక్షా కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన వైస్‌ఛాన్సలర్ పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడేలా అన్నిజాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు, నిర్లక్ష్యాలకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరిజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, అధ్యాపకులు, పరీక్షల నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.

సి.పి.గెట్ కన్వీనర్‌కు వినతిపత్రం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 10 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్నివిశ్వవిద్యాల పీజీ ప్రవేశాలకు నిర్వహించే సి.పి గెట్ (ఉమ్మడి పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షల ఆఖరు తేదీని పొడిగించాలని బహుజన విద్యార్థి సంఘం (బి.యస్.ఫ్),డెమొక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ (డి.యస్.ఏ) ఆధ్వర్యంలో సి.పి గెట్ కన్వీనర్ కట్ల రాజేందర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా లక్షలాది విద్యార్థులు అప్లై చేసుకునే అవకాశంఉందని కాబట్టి వెంటనే సి.పి.గెట్ ఆఖరి తేదీని పొడిగించాలని ఒకవారం రోజుల పాటు పొడగించాలని కోరారు. దీంతో సి.పిగెట్ కన్వీనర్ సానుకూలంగా స్పందించి పొడిగిస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో బి.యస్.ఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ డి.యస్.ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనపై బిజెపి పూజలు

గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త

దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయానికి వెళ్లిన బిజెపి శ్రేణులు మోడీ పేరన ప్రత్యేక అర్చనలు, పూజలు చేయించారు. మోడీ దేశం కోసం చూపిన విధేయతను తాము ఆరాధిస్తున్నామని, ఆయన ధీర్ఘ కాల పరిపాలన తమకు ఎంతో ఆనందదాయకమని బిజెపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ మేర్గు మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి బాలునాయక్, వార్డు మెంబర్ గుగులోతు వినోద, దేసు సురేష్, అనిల్, యాకయ్య పాల్గొన్నారు.

వానలు రాకముందే విత్తనాలు వేయొద్దు

గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త

వానాకాలం ప్రారంభం కాకముందే రైతులు తమ వ్యవసాయ భూముల్లో విత్తనాలు వేయవద్దని, దాని వల్ల రైతులు ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని గూడూరు వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ సూచించారు. వానలు పడక ముందే విత్తడం వల్ల నేలలో తగినంత తేమ లేక అవి సరిగా మొలకెత్తవన్నారు. ఎక్కువ ఊష్ణోగ్రతల కారణంగా విత్తనాలు ఎండిపోవచ్చని లేదా జీవశక్తిని కోల్పోవచ్చని అన్నారు. కొన్ని విత్తనాలు మొలకెత్తి కొన్ని మొలకెత్తకపోవడం వల్ల పంటలో సమానత్వం ఉండక రైతు నష్ట పోవాల్సి వస్తుందన్నారు. తొందరపడి వేసిన విత్తనాలు విఫలమైతే రైతులు తిరిగి విత్తనాలు వేయాల్సి వస్తుందని దీని వల్ల అదనపు ఖచ్చు భరించాల్సి వస్తుందన్నారు. మొలకెత్తకుడా నేలలో ఎక్కువ కాలం ఉండే విత్తనాలను పురుగులు, పక్షులు తినే అవకాశం ఉందని, వర్షం లేకపోవడం వల్ల ఎరువులు సరిగా కరగక నేలలో పోషకాలు కూడా వృథా అవుతాయని అన్నారు. వానలు పడకముందు విత్తిన పంటో కలుపు మొక్కల బెడద కూడా ఎక్కువగా ఉంటుందని, వీటన్నింటిని గుర్తించి రైతులు వానలు కురిసిన తర్వాతనే తమ పంట క్షేత్రాల్లో విత్తనాలు వేసుకోవాలని ఎఒ సూచించారు. ఇదిలా ఉండగా బుధవారం గూడూరు, మచ్చర్ల, ఊట్ల గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన ప్రత్యేక గ్రామసభల్లో వ్యవసాయశాఖకు సంబంధించి ఖేత్ బచావో అభియాన్, వరి కొయ్యల కాల్చివేత నిషేధం, నానో యూరియా వాడకం వల్ల కలిగే లాభాల, పంట మార్పిడి వల్ల ప్రయోజనాల గురించి రైతులకు అవగాహన కలిగించడం జరిగిందన్నారు. ఈ గ్రామసభల్లో మండల ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న ఎడిఎ శ్రీనివాసరావు పాల్గొన్నారని ఎఒ అబ్దుల్ మాలిక్ తెలిపారు.

శనిగరం గ్రామ సభలో ప్రజలను చైతన్యపరిచిన కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి

కమలాపూర్: ప్రభాతవార్త .

కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, ప్రజలతో మమేకమై పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పోలీసు అధికారిగా తన అనుభవాన్ని జోడించి, గ్రామస్తులకు అర్థమయ్యే సరళమైన భాషలో ఆయన మాట్లాడిన తీరు సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గ్రామీణ ప్రాంతాల్లో రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు



ప్రమాదాలను ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ప్రాణం ఒకటే, అది పోతే తిరిగి రాదు. అందుకే 'అరైవ్ అలైవ్' అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుండెకు హత్తుకోవాలి" అని పిలుపునిచ్చారు. హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి సాధారణ జాగ్రత్తలే ఎన్నో కుటుంబాలను కన్నీటి నుంచి కాపాడతాయని ఆయన ఉద్వేగంగా వివరించారు.గ్రామ అభివృద్ధి అనేది ప్రభుత్వం, ప్రజలు, పోలీసు శాఖ సమష్టి కృషితోనే సాధ్యమవుతుందని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సక్రమంగా వినియోగించుకుని గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. అదే సమయంలో గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలైనా ఉపేక్షి ంచబోమని హెచ్చరించారు.యువత భవిష్యత్తుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఆయన, మాదకద్రవ్యాల మహమ్మారి యువతరాన్ని నాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు."మీరు సమాజానికి వెలుగు కావాలి, చీకటికి బానిసలు కాకూడదు" అని యువతకు హితవు పలికారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై సమాచారం ఉంటే నిర్భయంగా తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.గ్రామంలో మహిళల, వృద్ధుల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా నేరాలను ముందుగానే అడ్డుకోవచ్చని, నేరస్తులను త్వరగా గుర్తించవచ్చని వివరించారు.ప్రజల సమస్యలను సావధానంగా విన్న ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా పోలీసింగ్ పూర్తి కాదని, గ్రామ శాంతి సౌభాగ్యాలకు మీరే నిజమైన రక్షణ కవచమని ఆయన అన్నారు.ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడిన ప్రతి మాటలో ప్రజల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి, బాధ్యత స్పష్టంగా కనిపించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసినట్టు సీఐ నవీన్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో, సర్పంచ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక అదృశ్యం.....

కేసు నమోదు చేసిన పోలీసులు

చంద్రుగొండ ప్రభాతవార్త

చంద్రుగొండ మండలం మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన 16 సంవత్సరాల బాలిక అదృశ్యమైన ఘటనపై చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఫిర్యాదుదారు బాలిక తండ్రి తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం న ఉదయం తాను మరియు తన భార్య కూలీ పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంట్లో ఉన్న తన కుమార్తె కనిపించలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తుల వద్ద మరియు ఇతర ప్రాంతాలలో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో బాధితుడు చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.అదృశ్యమైన బాలిక వివరాలు:వయస్సు : 16 సంవత్సరాలుఎత్తు : సుమారు 5.5 అడుగులురంగు : నలుపుదుస్తులు : ఎరుపు రంగు పంజాబీ డ్రెస్, నలుపు రంగు చున్నీఈ మేరకు చంద్రుగొండ పోలీసులు కేసు నమోదు చేసి బాలిక ఆచూకీ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. బాలిక ఎక్కడైనా కనిపించినా లేదా ఆమెకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ప్రజల సహకారంతో బాలికను త్వరగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు పోలీసులు చర్యలు కొనసాగిస్తున్నా ము స్థానిక పోలీసులు తెలిపారు

8వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ కు వినతిపత్రం అందజేత...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలోనీ 8వ వార్డులో జరిగిన పట్టణ ప్రగతి ప్రజాపాలనలో భాగంగా 8వ వార్డుకు చెందిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి పోటీ చేసిన అభ్యర్థి గూడెపు వంశీకృష్ణ (వకీల్)8వ వార్డులోని పలు ప్రధాన సమస్యలపై మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ దిలీప్ కుమార్ కి వినతి పత్రం అందించారు. ముఖ్యంగా కేరళ స్కూల్ ఎదురుగా గల సందీప్ కిరాణం వెనుక ఉన్నటువంటి ఇట్టం సిద్ధారాములు



గల్లీలో మున్సిపల్ స్ట్రీట్ లైట్ల తో పాటు దశాబ్ద కాలంగా పెండింగ్ ఉండి వాయిదా పడుతూ వస్తున్న రోడ్డు సమస్యలు పరిష్కరించాలని, మారుతి నగర్ లోనికి వెళ్లే చత్రపతి శివాజీ బొమ్మ నుండి ప్రభుత్వ గిడ్డంగుల దాకా ఉన్న ప్రధాన రోడ్డును 30 ఫీట్ల సిసి రోడ్ ను ఏర్పాటు చేయాలనీ, ఇదివరకే స్థలం కేటాయించిన అంగన్వాడీ కేంద్రాని త్వరితగతన నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని 8వ వార్డ్ మారుతి నగర్ లో మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మురికి కాలువలు బడ్జెట్ ను అనుసరించి నిర్మించాలి, మారుతి నగర్ కు ప్రత్యేక రేషన్ షాపును కేటాయించాల్సిందిగా జిల్లా పౌరసరఫరాల అధికారులకు అభ్యర్థించాలని, పంచముఖ హనుమాన్ దేవాలయం సమీపంలో ప్రభుత్వ గిడ్డంగుల దగ్గర హై మస్ట్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, 6, 7 వార్డుల ద్వారా వచ్చే వరదకు ప్రధాన కాలువగా ఉన్న 8వ వార్డ్ నుండి వెళ్లే వరద కాలువల12 ఫీట్లకు వెడల్పు చేయాలని సాధ్యమైనంత ఎక్కువ బడ్జెట్ ను 8వ వార్డుకు కేటాయించాలని అభ్యర్థించారు. అన్ని సమస్యలను మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ దిలీప్ కుమార్ మున్సిపల్ కౌన్సిల్లో చర్చించి సాధ్యమైనంత ఎక్కువ బడ్జెట్ ను మెజార్టీ సభ్యుల అభిప్రాయాలు మేరకు కేటాయిస్తామని వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామనీ పునర్ ఉద్ఘాటిస్తూ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కోలుగురి సురేష్, వార్డ్ ఆఫీసర్, మెడికల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్, మహిళా సంఘాల ఆర్పీలు, వివిధ పార్టీల కార్యకర్తలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుండ్ల చెరువు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

-- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణ శివారులోని గుండ్ల చెరువును బుధవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చెరువు ఎత్తు ఎక్కువగా ఉండటం వల్ల ప్రతి వర్షాకాలంలో బ్యాక్‌వాటర్ బ్యాక్ కొట్టి పట్టణంలోని పోచమ్మవాడతో పాటు పలు కాలనీలు నీట మునుగుతున్నాయని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. అంతేకాకుండా, చెరువు వెనుక భాగంలో ఉన్న సుమారు 100 మంది రైతుల వ్యవసాయ భూములు కూడా నీట మునిగి తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ రైతులు, కాలనీవాసులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. బాధితుల విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి... ఇరిగేషన్ శాఖ ఈఈ, డిఈ లకు ఫోన్ చేసి వెంటనే క్షేత్రస్థాయికి రావాలని ఆదేశించారు. దీంతో అధికారులు అక్కడికి చేరుకుని చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. రైతుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. హుజూరాబాద్ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ సమస్యనైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత

ఐదుగురు నిందితుల అరెస్ట్, రూ.9.90 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :

భద్రాచలంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు జరిపిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. మూడు వేర్వేరు ద్విచక్ర వాహనాలపై గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న 13.600 కేజీల ఎండు గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి మూడు బైక్‌లు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన మొత్తం సొత్తు విలువ



సుమారు రూ.9,90,000 ఉంటుందని అంచనా వేశారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్లు జి.గణేష్, కె.తిరుపతిల ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ సిహెచ్. శ్రీహరిరావు తన సిబ్బందితో కలిసి బుధవారం కూనవరంభద్రాచలం రోడ్డులోని ఇసుక రీచ్ వద్ద ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన మూడు వాహనాలను ఆపి తనిఖీ చేయగా గంజాయి గుట్టు రట్టయింది.

మొదటి వాహనం (కేటీఎమ్ డుక్ ఏపీ 40 కే 7290): ఈ బైక్‌ను తనిఖీ చేయగా 08.300 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. దీన్ని సీలేరు నుంచి కర్నూలు జిల్లాకు తరలిస్తున్న కర్నూలు జిల్లా మునగాలపాడుకు చెందిన షేక్ అజ్మతుల్లా (ఏ1), గంగాధర్ చౌహాన్ (ఏ2)లను అధికారులు అరెస్ట్ చేశారు.

రెండవ వాహనం (హీరో డెస్టిని 125 నెంబర్ ప్లేట్ లేదు): ఈ స్కూటర్‌లో 02.200 కేజీల గంజాయి దొరికింది. దీన్ని సీలేరు నుంచి నల్గొండకు తరలిస్తున్న నల్గొండ జిల్లా తుంగతుర్తికి చెందిన బొంకూరి లోకేశ్ (ఏ3), పానగళ్ళుకు చెందిన కోడదల అజయ్ కుమార్ (ఏ4)లుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

మూడవ వాహనం (యమహా ఎఫ్ జెడ్ఎస్ ఓడి30 జి5680): ఈ బైక్‌పై 03.100 కేజీల గంజాయిని ఒడిశా నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా పట్టుబడింది. నిందితుడిని ఒడిశా మల్కనగిరికి చెందిన నిమాచంద్ అధికారి (ఏ5)గా గుర్తించారు.

స్వాధీనం చేసుకున్న 13.600 కేజీల గంజాయి, మూడు వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను తదుపరి చట్టపరమైన విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ దాడిలో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు పి. రాజు, రమేశ్ బాబు, వెంకన్న, ప్రసన్నకుమార్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై సమాచారమివ్వండి:

ఎస్ఐ శ్రీహరిరావు జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా లేదా విక్రయాలపై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు కాల్ చేసి సమాచారం అందించాలని ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ శ్రీహరిరావు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

గుట్ట లక్ష్మీపురంలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

ఆరుగురు అదుపులో.. నగదు, సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలోని గుట్ట లక్ష్మీ ఎ్మపురం గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై కొత్తగూడెం టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం ఆకస్మిక దాడి నిర్వహించారు. పక్కా సమాచారంతో చేపట్టిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న పలువురిని గుర్తించిన పోలీసులు, ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.ఎస్సై మెడ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, ఘటన స్థలం నుండి రూ.12,480 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దాడి సమయంలో అక్కడ ఉన్న మరో ఇద్దరు వ్యక్తులు పరారైనట్లు సమాచారం. స్వాధీనం చేసుకున్న నగదు, వస్తువులతో పాటు అదుపులోకి తీసుకున్న వ్యక్తులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ జూద కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. పేకాట వంటి అక్రమ కార్యకలాపాలు కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దెబ్బతీస్తాయని, యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ఈ ఘటనతో గుట్ట లక్ష్మీ ఎ్మపురం పరిసర ప్రాంతాల్లో అక్రమ పేకాట స్థావరాలపై పోలీసులు మరింత దృష్టి సారించినట్లు తెలుస్తోంది. స్థానిక ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.